## పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



2 లో

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 25 | మే | 2024 | పేజీలు : 17




# నేటితో అఖరు....

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 24, మే జర్ న్యూస్: వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారానికి శనివారం నేటి సాయంత్రం తెరపడనుంది. 27వ తేదిన పోలింగ్ జరగనుండడంతో బీజేపి, బీఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీల ముఖ్య నేతలంతా నియోజకవర్గాల్లో పర్యటిస్తూ సమావేశా లు నిర్వహిస్తు పోల్ మేనేజ్మెంట్ పై దృష్టి సారించారు. మరో వైపు ఫోన్ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బీఆర్ఎస్, బీజేపి, కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి నేతలు సభలు, సమావేశాలతో ప్రచార జోరు పెంచారు.

**పోలింగ్ రెడీ ..** వరంగల్ , ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ఏర్పాట్లు తుది దశకు చేరాయి. ఈ నెల 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఇందు కోసం మిగతా 2లో..

**పోలింగ్ రెడీ**

బరిలో 52 మంది అభ్యర్థులు

జంబో బ్యాలెట్ పేపర్ సిద్ధం

## మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్



5 లో

### ప్రభుత్వ పాఠశాలల్లో మొదలుపెట్టిన పనులను

# వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హసన్ పర్తి , మే 24 ,మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ వసతుల కల్పనకు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో మొదలైన పనులను వేగవంతంగా ఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని బైరాన్ పల్లి, హరిశ్చంద్ర నాయక్ తండా, కొత్తపల్లి, అర్వపల్లి లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన పనులను నాణ్యతగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలల పునః ప్రారంభం సమీపిస్తున్న నేపథ్యంలో పాఠశాలల్లో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులను తయారు చేస్తున్న బైరాన్ పల్లి లోని మహిళా స్వశక్తి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఏకరూప దుస్తులను నిర్ణీత గడువులోగా అందించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో విద్యాలత, డిఆర్డిఓ నాగ పద్మజ, ఎంపీడీవో ప్రవీణ్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.



## పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకొన్న ఓటర్లు 143

### జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

వరంగల్ టౌన్ ,మే 24, మేజర్ న్యూస్: జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా 143 మంది ఓటు హక్కును వినియోగించు కున్నారని జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ ఖమ్మం నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల సందర్భంగా వరంగల్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సౌకర్యార్థం వరంగల్ ఎల్ బి కళాశాలలో ఏర్పాటు చేసిన సెంటర్ నందు ఈ నెల 21 నుండి చివరి రోజైన 24వ తేదీ శుక్రవారం వరకు మొత్తం 143 మంది పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించండి




దుగ్గొండి, మే 24, మేజర్ న్యూస్: పట్టభద్రుల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్ల న్న కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం నల్గొండ , ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఇంచార్జ్ కుమారస్వామి అధ్యక్షతన సమావేశం నిర్వ హించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా నర్సంపే ట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు విద్యావంతులు గ్రాడ్యుయేట్స్ ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రెళ్ల బాబు, దుగ్గొండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగ రావు, మల్లంపల్లి మాజీ సర్పంచ్ చుక్క రమేష్, రాజేశ్వర్ రావు, భాస్కర్, సూరా రెడ్డి, దుండు శ్రీనివాస్, శివాజీ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి



పరకాల, మే 24, మేజర్ న్యూస్: వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఓటు వేసి భారీ మెజార్టి తో గెలిపించాలని యూత్, కాంగ్రెస్ పార్టికి చెందిన నేతలు పిలుపు నిచ్చారు. శుక్రవారం కోర్టు ఆవరణంలో మచ్చ సుమన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు లక్కం శంకర్, అకినపల్లి రవికుమార్, దేవులపల్లి సాయి కుమార్ లను కలిసి తీన్మార్ మల్ల న్న కు ఓటు వేసి భారీ మెజార్టి తో గెలిపించా లని కోరారు. ఈ సందర్భంగా మచ్చ సుమన్ మాట్లాడారు. కార్యక్రమంలో చందుపట్ల రాజిరెడ్డి, బాసాని సుమన్, కొడపాక సాయి ,కత్తి తిరుపతి, వినయ్, నరేష్, కృష్ణకాంత్, శ్రీరామ్ రాజు, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేటితో అఖరు...

మొదటి పేజీ తరువాయి..

అవసరమైన పోలింగ్ కేంద్రా లను ఎన్నికల యంత్రాంగం సిద్ధం చేసింది. పర్యవేక్షణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలకు శిక్షణ కూడా ఇచ్చారు. మరో పక్క పట్టభద్రుల ఉప ఎన్నికల సందర్భంగా 25వ తేది సాయంత్రం 4 గంటల నుండి 27వ తేది సాయంత్రం 4 గంటల వరకు రాజకీయ పరమైన బల్క్ ఎస్ఎంఎస్‌లపై నిషేదం విధించినట్లు వరంగల్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి. ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఒక వేళ ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి బల్క్ ఎస్ఎంఎస్ లు పంపించి నట్లయితే చట్ట రీత్యా ఎన్నికల నిబంధనల మేరకు తగు చర్య తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

### ఎత్తుకుపై ఎత్తులు ...

ప్రచారానికి శనివారం సాయంత్రంతో ముగియ నుండగా సోమవారం ఎన్నిక జరగనుంది. దీంతో మూడు ప్రధాన పార్టీలు ఓటర్లను ఆకర్షించేందుకు ఎత్తుల కు పై ఎత్తులు వేస్తున్నాయి. పెద్ద ఎత్తున సభ, సమావేశాలతో పాటు తమ అనుచరులు , పార్టీ కార్యకర్తలతో క్షేత్ర స్థాయి లోకి వెళ్లి పట్టభద్రులైన ఓటర్ల ను కలిసే విధంగా ప్రణాళికలు చేసుకొని ముందుకు సాగుతున్నారు. ఎక్కడికక్కడ ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు పార్టీలు సిద్ధమవుతున్నాయి.

### ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ....

పట్టణాలు, గ్రామాల్లో వార్డుల వారీగా ఎంత మంది పట్టభద్రులు ఓటు నమోదు చేసుకున్నారనే సమగ్ర వివరాలను సేకరించారు. ఓటర్ల స్లిప్పుల ఆధారంగా ఆయా పార్టీల నేతలు ఓటర్ల వివరాలను సేకరించారు. ఓటరు స్లిప్పుల ఆధారంగా ఆయా పార్టీల నేతలు ఓటర్ల వివరాలను తీసుకొని పోల్ మేనేజ్మెంట్ కు సిద్ధమయ్యారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. క్షేత్ర స్థాయిలోని నేతలు తమ పరిధిలో ఎంత మంది ఓటర్లు ఉన్నారు అందులో తమ పార్టీకి అనుకూలంగా ఉండే వారు ఎందరు అన్న వివరాలతో కూడిన నివేదికలను పార్టీ ముఖ్య నేత లకు, ఎన్నికల ఇంచార్జ్ లు వ్యవహరిస్తున్న నేతలకు అందచేశారు. తద్వారా ఆయా ఓటర్ల ను ప్రసన్నం చేసుకునేందుకు సిద్ధమైనట్లు ప్రచారం జరుగుతుంది. కొందరు అభ్యర్థులు పట్టభద్రులను ప్రసన్నం చేసుకునేందు కు రికార్డెడ్ వాయిస్ తో కూడిన ఫోన్ కాల్స్ చేస్తూ తమకు ఓటు వేయాలని ఓటర్ల ను అభ్యర్థి స్తున్నారు. ఓటు వేయాలని ఓటర్ల ను ఆకర్షిస్తున్నారు. ఓటరు జాబితా ఆధారంగా ఇంటింటికి తిరుగుతూ తమ పార్టీ అభ్యర్థికి ఓట్లు వేయాలని కోరుతున్నారు. ప్రధానంగా ఒక్కో వార్డులో 500 లోపే ఓటర్లు ఉన్నందున వారిని గుర్తిం చడం సులభం కాబట్టి వారిని కలిసి అభ్యర్థించే పని పెట్టుకున్నారు. లేదంటే ఓటరు జాబితాలో ఫోన్ నంబర్ల ఆధారంగా ఫోన్ చేస్తూ ఓటు అభ్యర్థిస్తున్నారు.

# పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 24, మేజర్ న్యూస్ :ఈ నెల 27వ తేదీ న నల్లగొండ, వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాలలో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఓ ప్రకటనలో తెలిపారు. వరంగల్ ,ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు గాను ఈ నెల 27 తేది ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బహిరంగ సభలు,ర్యాలీలు నిషేధం అన్నారు. ఎన్నికల వేళ పోలింగ్ కేంద్రాల చుట్టూ గుమిగూడరాదని, పోలింగ్ కేంద్రం నుండి 200 మీటర్ల హద్దును దాటి ఓటర్లు తప్ప ఎవ్వరు లోపలికి రాకూడదని సూచించారు.

కమిషనరేట్ పరిధిలోని ప్రజలు ఇట్టి విషయం పైన దృష్టి సారించి పోలీస్ అధికారులకు,సిబ్బందికి సహకరించాలని కోరారు. ఎవరైనా ఈ నియమ నిబంధనలను పాటించకుండా ఇబ్బందులకు గురిచేస్తే అట్టి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

# ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా చేయాలి

### జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అధికారులను ఆదేశించారు

ఖానాపూర్ మే 24, మేజర్ సూర్య న్యూస్ : శుక్రవారం నర్సంపేట డివిజన్లోని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ , ఖానాపూర్ ఐనయ్యపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లలో పిఏసీఎస్, ఎఫ్ పి ఓ, ఐకెపి ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు సమీపిస్తున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా, కాంటా లో ఆలస్యం జరగొద్దని, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ స్థానిక రైతులతో, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో మాట్లాడి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకు





న్నారు. ఇప్పటివరకు మార్కెట్ యార్డ్ కు 50 శాతం ధాన్యం వచ్చిందని, వాటిని సేకరించి మిల్లులకు పంపించడం జరిగిందని కలెక్టర్ అన్నారు. వర్షం కురిసినను రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బాయిల్ మెష్ కు ట్యాగ్ చేస్తూ 100% ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని కలెక్టర్ ఆన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐ ఎఫ్ ఎస్ రేవంత్ చంద్ర, డిఆర్డిఓ కౌసల్యాదేవి , జిల్లా పౌర సరఫరాల అధికారి శివప్రసాద్ రెడ్డి, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా కోఆపరేటివ్ అధికారి సంజీవరెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతోనే దేశ భద్రత



### పట్టభద్రుల మద్దతు బీజేపీకే

### బీజేపీ గెలిస్తే విద్య,ఉద్యోగుల సమస్యలు పరిష్కారం

### ప్రజలకు వెన్నుపోటు పొడవడంలో కాంగ్రెస్,బిఆర్ఎస్ ఒక్కటే

### బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని మెజారిటీతో గెలిపించాలి

### బీజేపీ రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు

గీసుగొండ,మే 24,మేజర్ న్యూస్ (సూర్య): ఈ నెల 27న జరిగే వరంగల్- ఖమ్మం- నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ధర్మారంకు చెందిన బీజేపీ రాష్ట్రకౌన్సిలర్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు పిలుపునిచ్చారు. బీజేపీతోనే విద్యావంతులకు న్యాయం జరుగుతుందని, బీఆర్ఎస్ ,కాంగ్రెస్ పార్టీలు నిరుద్యోగులను, ఉద్యోగులను మోసం చేసిందని ఆరోపించారు.ఏబీవీపీ విద్యార్థి దశ నుండి నుంచి జాతీయ స్థాయికి ఎదిగి విద్యార్థుల కోసం పోరాడిన ప్రేమేందర్ రెడ్డిని పట్టభద్రులు ఆశీర్వదించాలని అన్నారు.పట్టభద్రులు,ఉద్యోగులు బాధ్యతయుతంగా ఓటింగ్ లో పాల్గొనాలని సూచించారు.దేశంలో మోడీ పాలనలో అభివృద్ధి జరిగిందని,అన్ని దేశాలు మోడీని ప్రశంసిస్తున్నారని,దేశ భద్రతలో బీజేపీ కృషి మరువలేనిది అన్నారు. నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు విస్మరించాయని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను ఎవరు నమ్మలేరని,కనుమరుగవుతున్న బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డి పట్టభద్రులకు ఏం చేయలేడని అన్నారు.బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలుపు తోనే రానున్న రోజుల్లో నిరుద్యోగులకు, ఉద్యోగులకు మేలు జరుగుతుందని.చట్ట సభల్లో బీజేపీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు.ఈ నెల 27న నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# ఏ రకం వడ్లకు బోనస్ ఇస్తుందో చెప్పని వైనం

### ప్రభుత్వ రకాలు, ప్రైవేటు రకాలతో పాటు జిల్లాకో వెరైటీ

### ఏ రకాలు సాగు చేయాలో తెలియక

### అయోమయంలో రైతులు

### జాబితాలో లేని సన్నాలు సాగు చేస్తే బోనస్పై సందేహాలు



వెంకటాపురం నూగూరు మే 24 మేజర్ న్యూస్ సూర్య: వానకాలం సీజన్లో సన్న ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం.. ఇందుకు సంబంధించి కార్యాచరణ మాత్రం ప్రారంభించలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఏఏ రకాల సన్నాలను సాగు చేయాలో చెప్పకుండా సాగదీయడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సీజన్ నుంచి సన్నాలకు బోనస్ ఇస్తామని, సన్న రకాల జాబితాను వ్యవసాయశాఖ ఇస్తుందని మంత్రులు ప్రకటించారు. కానీ ఇప్పటి వరకు వ్యవసాయ శాఖ నుంచి ఎలాంటి జాబితా విడుదల కాలేదు. ఓవైపు రైతులు విత్తనాలు కొనుగోలు చేస్తూ తుకాలు(నారు) పోసేందుకు సిద్ధమవుతుంటే.. ప్రభుత్వం ఏఏ సన్న రకాలను సాగు చేయాలనే దానిపై స్పష్టత ఇవ్వలేదు. దీంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. ఒకవేళ సన్నాల జాబితా లేకుండా రైతులు తమ ఇష్టమొచ్చిన రకాలను సాగు చేస్తే కొనుగోలు సమయంలో ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. తీరా రైతులు సాగు చేశాక.. ప్రభుత్వం బోనస్ ఇవ్వకుంటే రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుంది. రైతులు సన్నాల జాబితా కోసం ఎదురు చూస్తున్నారు.

# తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



### డోర్నకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగదీష్

డోర్నకల్ మే 24: మేజర్ న్యూస్ (సూర్య) : వరంగల్-ఖమ్మం-నల్లగోండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రజాగోంతుక తీన్మార్ మల్లన్న ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని డోర్నకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగదీష్ నాయక్ కోరారు.మండలంలోని చిలుకోడు,పెరుమాళ్ళ సంకీస గ్రామంలో వాటి పరిధిలోని దుబ్బతండా, మోదుగు గడ్డ తండాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.పట్టభద్రులను కలిసి ప్రజా సమస్యలు, నిరుద్యోగ యువత సమస్యలు తెలిసిన నాయకుడు తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల.ఉపేందర్ గౌడ్, యూత్ అధ్యక్షులు బత్తుల.రాజు,సతీష్,లాజర్, వెంకన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు



## మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి కాంగ్రెస్

వెంకటాపురం నూగూరు (మే24 మేజర్ న్యూస్ సూర్య): ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కి బ్యాలెట్ పేపర్ లో క్రమం సంఖ్య 2 కు మొదటి ప్రాధాన్యతగా 1వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని వెంకటాపురం మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో బర్లగూడెం రామచంద్రాపురం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ బాబు తదితరులు గ్రాడ్యుయేట్ ఓటర్లు పాల్గొన్నారు.

## శాసనమండలిలో ప్రశ్నించే గొంతుతీన్మార్ మల్లన్నదే కావాలి

### తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జీలకర్ర



నెల్లికుదురుమే 24 మేజర్ న్యూస్(సూర్య) కాంగ్రెస్ పార్టీబలపరిచి నఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నదే శాసన మండలి లోప్రశ్నించే గొంతుకఅని తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జిలకర యాలాద్రి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా మహబూబాబాద్ వచ్చిన తీన్మార్ మల్లన్న తొర్రూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్మర్యాదపూర్వకంగా కలిసారు.అనంతరం వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లోకంప్యూటర్ యుగంలో యువత భారతదేశానికి పునాదులుగా మారాలంటే విద్యావంతులైన మేధావులుతీన్మార్ మల్లన్నకు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలనిఅన్నారు.

## ప్రేమేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

### బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మదన్ లాల్



నెల్లికుదురు మే 24 మేజర్ న్యూస్(సూర్య): భారతీయ జనతా పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిని అత్యధికమెజారిటీతో గెలిపించాలనిశుక్రవారం మండలంలోని నైనాల గ్రామంలో రత్తిరాం తండా ఎంపీటీసీ బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మదన్లాల్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మదన్ లాల్ మాట్లాడుతూ పట్టభద్రులు రానున్న భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొనిఅభివృద్ధి వైపు ఓటు వేయాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులుసట్లసంతోష్,తోటసురేష్,తోటరమేష్,పెరుమాండ్ల శివ సాయిగౌడ్,నవీన్,సురేష్ నాయక్ తదితరులు ఉన్నారు.




## తునికాకు బోనస్ లబ్ధిదారులకు వెంటనే చెల్లించాలి

### తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం

వాజేడు మే 24 మేజర్ న్యూస్ సూర్య: గత 9 సంవత్సరాల నుండి పెండింగ్ లో వున్న తునికాకు బోనస్ డబ్బులు చెల్లించాలని సీపీఎం పార్టీ, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో వాజేడు మండలం దూలపురం పారెస్ట్ రేంజ్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కుర్సం ప్రవీణ్, శాంత కుమారి మాట్లాడుతూ ఆదివాసుల రెండవ ప్రధాన పంట అయిన తునికాకు సేకరణ అని, తునికాకు సేకరణకు అనేక అటుపొట్లూ ఎదుర్కొని ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని సేకరిస్తే, తునికాకు సేకరణకు ప్రభుత్వం బోనస్ రూపంలో ఆదాయం కల్పిస్తే, రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారులకు పంపిణి జరగినా వాజేడు, వెంకటాపురం మండలాల లబ్ధిదారులకు బోనస్ నిధులు చెల్లించకుండా అధికారులు అలసత్వం చేస్తూ లబ్ధిదారులకు డబ్బులు చెందకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. బోనస్ నిధులు విడుదల అయ్యి సంవత్సర కాలం అవుతున్న లబ్ధిదారులకు చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.తక్షణమే 2016 నుండి 2022 వరకు పెండింగ్ లో వున్న బోనస్ డబ్బులను మండలం లో వున్న లబ్ధిదారులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని యెడల లబ్ధిదారులందరిని ఏకం చేసి పారెస్ట్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సీపీఎం నాయకులు దామోదర్, కృష్ణ బాబు, తునికాకు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

మరిపెడ,మే 24,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండలం లోని గిరిపురం,తానంచెర్ల సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరా లో అంత రాయం ఉదయం 8:00గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందని మరిపెడ సబ్ డివిజన్ ఏడిఈ లోక్ నాద్ రెడ్డి తెలిపారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ పెద్ద నాగరం 132 సబ్ స్టేషన్ మరమ్మతులు తో పాటు గిరిపురం,తానంచెర్ల సబ్ స్టేషన్ లో మరమ్మతులు చేపట్టన్నునారని తెలిపారు. ఆయా సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుంది కాబట్టి ఆయా గ్రామాల లోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# త్రాగునీటి వసతుల పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్

జనగామ, మే, 24, మేజర్ న్యూస్: పాఠశాలలో చేపట్టిన త్రాగునీటి వసతుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జనగామ మండలం పెంబర్తిలోని పాఠశాలలో త్రాగునీటి సౌకర్యానికి నిర్మించిన





అసంపూర్తి గా నిలిచిన పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల మౌలిక వసతుల కల్పన కొరకు చేపడుతున్న పనులు నాణ్యతతో చేపట్టాలన్నారు. కలెక్టర్ వెంట డి ఆర్ డి ఓ మొగులప్ప, ఎంపీడీవో సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలి

### జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్

స్టేషన్ ఘనపూర్, మే 24,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతులకు వానాకాలం సంబదించిన విత్తనాల కొనుగోలు విషయంలో పాటించాల్సిన జాగ్రత్తల గురించి జనగామ జిల్లా వ్యవసాయాధికారి వినోద్ కుమార్ శుక్రవారం వివరించారు.రైతులు లూజుగ, విడిగా ఉన్న విత్తనాలను కొనుగోలు చేయకూడదని తెలిపారు. విత్తనాలను లైసెన్సు ఉన్న డీలర్ దుకాణాలలో మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసే ముందు ప్యాకెట్ కి సంబదించిన పూర్తి సమాచారాన్ని అనగా కంపెనీ, రకం, గడువు తేదీ, లాట్ నెంబర్ పరిశీలించి కొనుగోలు చేయాలని పేర్కొన్నారు.విత్తన ప్యాకెట్ కవర్లని పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మల్కా పూర్ వ్యవసాయ విస్తరణ అధికారి బూర్ల నర్సింహులు, చిన్నపెండ్యాల వ్యవసాయ విస్తరణ అధికారి గుగులోతు వినయ్ కుమార్, చిల్పూర్ వ్యవసాయ విస్తరణ అధికారి భూక్య రేవంత్, లింగం పల్లి వ్యవసాయ



విస్తరణ అధికారిణి మాచర్ల ప్రవళిక,రైతులు పాల్గొన్నారు .

# జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

### జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి

### సీనియర్ సివిల్ న్యాయమూర్తి కన్నయ్య లాల్

ములుగు, సూర్య ప్రతినిధి మే 24 (మేజర్ న్యూస్): జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జిల్లా సీనియర్ న్యాయమూర్తి టి కన్నయ్య లాల్ కోరారు. ములుగు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జూన్ 8న నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఉద్దేశించి, ములుగు ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజర్స్ స్టాండింగ్ కౌన్సిల్స్, చిట్ ఫండ్ కంపెనీస్, బ్యాంకు మేనేజర్స్ తో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ







సమావేశంలో ములుగు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కమ్ సీనియర్ సివిల్ జడ్జి టి. కన్నయ్య లాల్ మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల సూచనల మేరకు జూన్ 8న ములుగు జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక ఎంవిఓపి కేసులు, పెండింగ్ సివిల్ కేసుల పరిష్కారానికి సహకరించాలని తెలిపారు. రాజీ పడదగు కక్షిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాజీమార్గం ద్వారా వారి కేసును పరిష్కరించుకునేలా అందరూ సహాయపడాలని తెలియజేశారు. లోక్ అదాలత్ పట్ల ఎటువంటి న్యాయ సలహా సూచనల కొరకు అయిననూ న్యాయ సేవా అధికార సంస్థలను ఆశ్రయించి, న్యాయ సలహాలు, సూచనలను పొందగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజర్స్, చిట్ ఫండ్ మేనేజర్స్, లీడ్ బ్యాంకు మేనేజర్స్ వివిధ బ్యాంకు మేనేజర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి





జనగామ ,,మే 24, మేజర్ న్యూస్: మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. శుక్రవారం జనగామ మండలం పెంబర్తి గ్రామం లోని మహిళా మండల భవనంలో స్కూల్ యూనిఫామ్ దుస్తుల మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ సందర్శించారు.పెంబర్తి గ్రామ మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో మహిళలు కుడుతున్న విద్యార్థుల యూనిఫామ్ దుస్తులను కలెక్టర్ పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలతో యూనిఫాంలో నిర్ణీత సమయంలో అందజేయాలన్నారు. ఈ సందర్భంగా మహిళలు కుట్టిన యూనిఫామ్ ను విద్యార్థినికి ధరింపజేసి ప్రత్యక్షంగా పరిశీలించారు. డి ఆర్డిఓ వివరిస్తూ 3117 స్కూల్ యూనిఫామ్ దుస్తులు కుట్టించి ఇవ్వడానికి సిద్ధం చేసినట్టు తెలిపారు. పెద్ద పహాడ్, చౌడారం, పెంబర్తి కేంద్రాలలో ఇవ్వడం జరిగిందని ఇప్పటివరకు 800 యూనిఫామ్ దుస్తులు కుట్టడం జరిగిందన్నారు. జూన్ 5 తేదీలోపు ఇచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, అందుకొరకే యూనిఫామ్ దుస్తులు కుట్టే బాధ్యతను మహిళలకే అప్పగించినట్లు తెలిపారు. మహిళలు సాధికారిత దిశగా కొనసాగడం అభినందించదగిన విషయమని ఇకముందు కూడా మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మొగులప్ప, ఎంపీడీవో సంపత్, ఏపిఎం కవిత, సీసీలు శ్రీనివాస్, శంకర్, స్వప్న పాల్గొన్నారు.

## 28న గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా సదస్సును జయప్రదం చేయాలి

### జిఎంపిఎస్ మండల కార్యదర్శి కాడబోయిన రమేష్

ఆత్మకూరు మే ,24 : సూర్య న్యూస్): ఈనెల 28 జరిగే సదస్సును విజయవంతం చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ఆత్మకూర్ మండల అధ్యక్ష కార్యదర్శు ముద్దం సాంబయ్య . కాడ బోయిన రమేష్ గొల్ల కురుమలకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన ప్రకటనలో మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం గొల్ల కురుమలకు గొర్ల పంపిణీ చేసి కోటీశ్వరులను చేస్తామనగా గొల్ల కురుమలందరు అప్పులు తెచ్చి డీడీలను కట్టి రెండు సంవత్సరాలు దాటుతున్న కోటీశ్వరుని చేయకుండా అప్పుల పాలు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో గొల్ల కురుమలకు రెండు లక్షలు గొర్ల పంపిణీకి బదులు నగదు బదిలీ చేస్తామని చెప్పారని,వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టినట్టు గొర్ల పంపిణీ నగదు బదిలీ ద్వారా అమలు చేయాలని జిల్లా సదస్సు ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి గొర్ల పంపిణీ అమలు చేసుకునే విధంగా భవిష్యత్తు నిర్ణయాలు తీసుకోని ప్రభుత్వంపై ఒత్తిడి చేసి అమలు చేయించుకొనుటకుఈ సదస్సు హనుమకొండ జెడి కార్యాలయం దగ్గరఎంజీఎం సెంటర్లో జరుగుతుందన్నారు. ఈసదస్సుకు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కిల్లె గోపాల్. ఉడుత రవీందర్ గార్లతోపాటు ప్రొఫెసర్లు .రాష్ట్ర నాయకత్వం హాజరవుతున్నారని తెలిపారు, గొల్ల కురుమలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## పట్టభద్రుల ఉప ఎన్నికల్లో విద్యావంతుల మద్దతు కాంగ్రెస్ కే

### తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యతతో భారీ మెజారిటీ ఇవ్వాలి

### ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

### స్టేట్ కోఆర్డినేటర్ టిపిసిసి ప్రచార కమిటీ ప్రొఫెసర్ గాదే దయాకర్

గీసుగొండ మే24 మేజర్ న్యూస్ (సూర్య) ఈ నెల 27న జరగనున్న వరంగల్-నల్గొండ-ఖమ్మం పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు అత్యధిక ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని స్టేట్ టిపిసిసి ప్రచార కోఆర్డినేటర్ ప్రొఫెసర్ గాదే దయాకర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టబద్రులు కాంగ్రెస్ వైపే ఉన్నారని, విద్యా,ఉద్యోగుల విషయంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని, పట్టభద్రులు బి.ఆర్.ఎస్ ను నమ్మే పరిస్థితి లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని,సవాళ్లతో కూడిన సమస్యలు పరిష్కరిస్తూ, ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్లాడని అన్నారు.పట్టభద్రుల ఎన్నికల్లో గ్రాడ్యుయేట్స్ అందరూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ,కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.తీన్మార్ మల్లన్న



గెలుపు కోసం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సారథ్యంలో నియోజకవర్గ ఎమ్మెల్సీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ సహకారంతో ప్రచారం చేసినట్లు ఆయన తెలిపారు.పరకాల నియోజకవర్గ మండలాల్లోని కాంగ్రెస్ కార్యకర్తలు, సమన్వయ కమిటీ సభ్యులు సమావేశాలు ఏర్పాటు చేసి వారి సూచనలతో తీన్మార్ మల్లన్న గెలుపుకోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి సీఎం రేవంత్ రెడ్డికి,పరకాల ఎమ్మెల్యే రేవూరిప్రకాష్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని పేర్కొన్నారు.ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడులా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కష్టపడాలని అన్నారు.

## విద్యుత్ తీగలు మీదపడి గేదె మృతి



గీసుగొండ మే24 మేజర్ న్యూస్ (సూర్య): గతరాత్రి గాలివాన రావడంతో చెట్టు విరిగి కరెంట్ పోల్ మీదపడటంతో కరెంట్ తీగలు తెగి గేదకు తగలడంతో పాకనాటి సమ్మయ్యకు చెందిన గేదె అక్కడికక్కడే చనిపోయింది.ఈ సందర్భంగా సమయ్య మాట్లాడుతూ గేదె మృతితో తమకు 50వేల రూపాయల నష్టం జరిగిందని ఆవేదనవ్యక్తం చేశాడు.ప్రభుతం తమను ఆదుకోవాలని కోరారు.దౌడు భరత్ ఎంపీటీసీ కొమల,గ్రామ పార్టీ అధ్యక్షుడు దౌడు ప్రవీణ్ కుమార్,బోడకుంట్ల కుమారస్వామి సారయ్యను పరామర్శించారు. ప్రభుత్వం తరపున ఆదుకుంటామని సమ్మయ్యకు భరోసా కల్పించారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

### పిఎసిఎస్ చైర్మన్ ఏరుగొండ రవీందర్ గౌడ్



ఆత్మకూరు మే 24, (సూర్య న్యూస్): నల్గొండ వరంగల్ ఖమ్మం ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న తీర్మాన్ మల్లన్న ను పట్టభద్రులు గెలిపించాలని ఆత్మకూరు వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ అభ్యర్థించారు. శుక్రవారం మండలంలోని తిరుమలగిరి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీఅభ్యర్థి తీన్మార్ మల్లన్న ప్రచార కోసంపరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆదేశాల మెరకు ప్రతి పట్టభద్రుల ఓటర్లకు ఇంటికి తిరుగుతూ తీన్మార్ మల్లన్న ను గెల్పించాలంటూ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రవిందర్ గౌడ్ ,మాజీ సర్పంచ్ బూర రాజెందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మోరె నగేష్, మాజీ ఉప.సర్పంచ్ మిరియాల కుమార్,బూర సంతోష్, యూత్ ప్రధాన కార్యదర్శి గురిజాల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.


## తీన్మార్ మల్లన్న భారీ మెజార్టీతో గెలిపించాలి

### కాంగ్రెస్ నాయకులు విసారపు శ్రీపాల్ రెడ్డి



మరిపెడ,మే 24,మేజర్ న్యూస్(సూర్య):వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టుభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రజా గొంతుక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని మరిపెడ మండలం నాయకులు విసారపు శ్రీపాల్ రెడ్డి అన్నారు.శుక్రవారం ఆయన మరిపెడ పట్టణ కేంద్రంలో శ్రీ సాయి సందీపిని ఒకేషనల్ కళాశాల అధ్యాపకులతో,విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు రానున్న పట్టుభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అలువాల ఉపేందర్,ప్రజాపతి,కొంపల్లి సురేందర్ రెడ్డి,దుగుంట్ల వెంకన్న,ఉప్పలయ్య, రామచంద్ర,కమలాకర్, వెంకన్న ,కొమ్మ అనిల్,రమేష్, సంతు,కాలేజీ అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

## గెస్ట్ టీచర్,గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం




హసన్ పర్తి, మే 24, మేజర్ న్యూస్: ఉమ్మడి వరంగల్ జిల్లాలోని హసనపర్తి,వంగర, వేలేరు, బండారుపల్లి, నెక్కొండ, కొడకండ్ల లో గల రెసిడెన్షియల్ పాఠశాల,జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న వివిధ సబ్జెక్టులు బోధించేందుకు గెస్ట్ టీచర్స్, గెస్ట్ లెక్చరర్ పోస్టుల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హసన్పర్తి రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.ఇందుమతి తెలియజేశారు. పూర్తి వివరాల కొరకు 9866559727 ను సంప్రదించవలసినదిగా సూచించారు.

## మరిపెడ మునిసిపల్ వార్డు ఆఫీసర్ల కమిటీ ఎన్నిక

**- అధ్యక్షుడిగా గుర్రాల రాములు, కార్యదర్శిగా బోడ మంగిలాల్**





మరిపెడ,మే 24, మేజర్ న్యూస్ సూర్య: మరిపెడ ము న్సిపాలిటీ కార్యాలయంలో వి ధులు నిర్వహించే వార్డు ఆ ఫీసర్ల సమావేశం శుక్రవారం జరిగింది.ఈ సందర్భంగా వా ర్డు ఆఫీసర్లు కమిటీని ఏర్పా టు చేసుకున్నారు. అధ్యక్షుడి గా గుర్రాల రాములు, కార్య దర్శిగా బోడ మంగిలాల్, కో శాధికారిగా టి. రాధిక, ఉపా . ధ్యక్షుడిగా వేల్పుల వెంక టనారా యణలను ఎన్నుకోవటం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షుడు రాములు మాట్లాడుతూ సమస్యల సాధన,విధుల్లో సమన్వయం కోసం కమీటిని ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు.ప్రతి ఉద్యోగి నిత్య శ్రామికుడే అని,శ్రమైక జీవితంలో అంతా కలిసి కట్టుగా పని చేయాలని సూచించారు. మున్సిపాలిటీలోని తమ సంఘం తరపున సమస్యల సాధనకు కృషి చేస్తామన్నారు. తనపై నమ్మకం ఉంచి ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు

## రాకేష్ రెడ్డిని గెలిపించాలని బి.ఆర్.ఎస్.యూత్ నాయకుల ప్రచారం



గీసుగొండ మే24 మేజర్ న్యూస్ (సూర్య): పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు గీసుగొండ మండలంలోని మనుగొండ, గీసుగొండ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రుల ఓటర్లని అభ్యర్థించినట్లు క్లస్టర్ ఇన్చార్జి కోట ప్రమోద్ తెలిపారు.బిజెపి,కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేస్తుందని పట్టభద్రులు వాళ్ళను నమ్మే పరిస్థితి లేదని అన్నారు.కార్యక్రమంలో మనుగొండ మాజీ సర్పంచ్ నమ్మిండ్ల రాజు రమ,మాజీ ఎంపీటీసీ మూగల రవీందర,గీసుగొండ గ్రామ పార్టీ అధ్యక్షులు పసుల రాజేందర్,రమేష్ చాపర్తి సుధాకర్,ఓదెల రాజు,తోట సాంబయ్య,పట్టబద్రులు పాల్గొన్నారు.

# చర్లపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిపై డిపిఓకు ఫిర్యాదు

**ఫిర్యాదు చేసి నాలుగు రోజులు గడిచిన పట్టించుకోని జిల్లా అధికారి**

**చర్లపల్లి గ్రామపంచాయతీ పై గతంలో కూడా ఫిర్యాదులు... గ్రామ మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి**




పరకాల రూరల్ మే 24 మేజర్ న్యూస్: నడి కూడ మండలం చర్లపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పై మండల పంచాయతీ అధికారిపై ఈనెల 20వ తేదీ జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేయడం జరిగిందని జిల్లా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోకపోగా నిర్లక్ష్యపు సమాధానం చెబుతూ పట్టించుకోవడం లేదు అని చర్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చాడ తిరుపతిరెడ్డి మీడియా ముఖంగా తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ పదవిలో మేము మా పాలకవర్గం ఉన్నప్పుడు చర్లపల్లి గ్రామంలో గ్రామ పాలకవర్గం సమక్షంలో గ్రామసభ తీర్మానం లేకుండా గ్రామ పాలకుల పదవీకాలం ముగియడంతో పంచాయతీ కార్యదర్శి సొంత నిర్ణయాలతో గ్రామ జనాభాకు పరిమితికి మించి పారిశుద్ధ్య కార్మికుడిని నియమించడం జరిగిందని ఇప్పటికే గ్రామానికి ఏడుగురు పారిశుధ్య కార్మికులు ఉండగా వారు మరొకరిని పెట్టడం సొంత నిర్ణయాలు తీసుకోవడం పలు అనుమానాలు ఉన్నాయని జిల్లా పంచాయతీ అధికారికి 20వ తేదీన గ్రామ పంచాయతీ కార్యదర్శి పై మండల పంచాయతీ అధికారిపై ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు పట్టించుకోవడం లేదు అని వారు ఆరోపించారు. గ్రామంలో 3310 మంది జనాభా ఉండగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏడుగురిని పారిశుద్ధ్య కార్మికులను నియమించవలసి ఉండగా పాలకుల పదవీకాలం ముగియడంతో పంచాయతీ కార్యదర్శి చేతివాటంతో ఒకరిని ఎక్కువగా నియమించడం పై పలు అనుమానాలు ఉన్నాయని అట్టి పారిశుద్ధ్య కార్మికుని తొలగించి ఎవరికి సమాచారం తెలవకుండా జనాభా ప్రతిపాదన తీసుకోకుండా ఒక పారిశుధ్య కార్మికుడిని నియమించిన పంచాయతీ కార్యదర్శి పై మరియు పంచాయతీ కార్యదర్శులు ప్రోత్సహిస్తున్న మండల పంచాయతీ అధికారిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. గతంలో కూడా చర్లపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పై గ్రామస్తులు పలు ఫిర్యాదులు చేయడం జరిగిందని గత జిల్లా పంచాయతీ అధికారులు విచారణ చేపట్టడం జరిగిందని వారు మీడియా ముఖంగా తెలియజేశారు. జిల్లా పంచాయతీ అధికారిని వివరణ కోరగా. . చర్లపల్లి గ్రామ మాజీ సర్పంచి చాడ తిరుపతిరెడ్డి ఫిర్యాదు చేసింది. వాస్తవమేనని దానిపై విచారణ చేపట్టిన అనంతరం చర్యలు చేపట్టడం జరుగుతుందని విచారణ కోసం అధికారిని నియమించడం జరిగిందని తెలియజేశారు.



## తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించాలి

**మగ్దుంపురం ఎంపీటీసీ చీకటి స్వరూప ఓదయ్యగౌడ్**

చెన్నారావుపేట మే 24 (సూర్య మేజర్ న్యూస్): తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించాలని మగ్దుంపురం ఎంపీటీసీ చీకటి స్వరూప ఓదయ్యగౌడ్ అన్నారు. ఈనెల 27వ తేదీన జరగబోయే వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ ఉప ఎన్నిక ఎందుకు వచ్చిందో విద్యావంతులైన ప్రతి ఒక్కరు ఒక్కసారి ఆలోచించాలన్నారు. కెసిఆర్, కేటీఆర్ తెలంగాణ సెంటిమెంటును అడ్డం పెట్టుకొని మన తెలంగాణ ప్రజల కోట్లాది రూపాయల సొమ్మును దోచుకొని, తమ స్వార్థ రాజకీయాల కోసం దొంగ ఓట్లతో పల్లా రాజేశ్వర్ రెడ్డిని గెలిపించుకొని తమ స్వార్థం కోసం రాజీనామా చేయించడం వల్లనే ఈ ఉప ఎన్నిక వచ్చిందన్నారు. ఇప్పుడు కూడా ఈ ఉప ఎన్నికలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు లోపాయకారికంగా ఏకమై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను ఓడించాలనే ఉద్దేశంతో డబ్బులతో ఆశ చూపుతున్నారన్నారు. అంతేకాక ఎన్నో కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్నారన్నారు. దయచేసి విద్యావంతులు, మేధావులు ఆలోచించి పార్టీలకతీతంగా మనకోసం గలమెత్తి, ప్రశ్నించే గొంతుకై నిలబడ్డ తీన్మార్ మల్లన్నకు మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

## స్వతంత్ర అభ్యర్థి అశోక్ కుమార్ కే బిఎస్పీ మద్దతు

**బహుజన్ సమాజ్ పార్టీ స్టేట్ ఈసి మెంబర్ నీర్మాల రత్నం, జనగామ జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్**



జనగాం, మే 24 (మేజర్ న్యూస్) సూర్య: ఈనెల 27వ తారీకున జరిగే ఉమ్మడి వరంగల్, నల్గొండ,ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుడు, బహుజన నాయకుడు పాలకూరి అశోక్ కుమార్ కి రాష్ట్ర బీఎస్పీ పార్టీ మద్దతు ప్రకటించినట్లు బహుజన్ సమాజ్ పార్టీ స్టేట్ ఈసి మెంబర్ నీర్మాల రత్నం,జనగామ జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ లు తెలిపారు. శుక్రవారం జనగాం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ పూలే అధ్యయన వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువత కోసం అహర్నిశలు పోరాటాలు చేసి, జైలు జీవితం గడిపిన అశోక్ కుమార్ కి బహుజన్ సమాజ్ పార్టీ మద్దతు తెలపడం శుభసూచకం అన్నారు,అశోక్ కుమార్ బ్యాలెట్ పేపర్ లో వరుస నంబర్ 18మీద మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మీ అందరి ప్రతినిధిగా చట్టసభకు పంపించాలని కోరారు.సమావేశంలో పలువురు బిఎస్పీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రథమ ప్రవేశాలకు ఈనెల 25న చివరి తేదీ

**అమీనాబాద్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రసన్నలక్ష్మి**

చెన్నారావుపేట మే 24 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఆమీనాబాద్ గ్రామంలోని మోడల్ స్కూల్ లో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులను అహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈ నెల 25 చివరి తేది అని online website www. tsmodelschools.comలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపీసీలో 40 సీట్లు, బైపీసీలో 40 సీట్లు, సీఈసీలో 40 సీట్లు, ఎంఈసిలో 40 సీట్లు ఉన్నట్లు తెలిపారు. కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆన్ లైన్ దరఖాస్తులకు చివరి తేదీ ఈనెల 25 వరకు ఉందని ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవడానికి ఎలాంటి ఫీజు ఉండదని ఆమె తెలిపారు.

# ప్రతి శుక్రవారం డ్రై డే విధానం పాటించాలి





### జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాకాధికారి డాక్టర్ కళావతి బాయి

మహబూబాబాద్, రూరల్, మే 24,మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది, స్టానిక గ్రామ పంచాయతీ సిబ్బంది తో కలిసి ప్రజలకు ప్రతి శుక్రవారం డ్రై డే విధానం పాటించేలా అవగాహన కలిగించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. కళావతి బాయి అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ మండలం లోని మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు గ్రామాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. కళావతి బాయి సందర్శించారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తప్పనిసరిగా ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని, స్టానిక గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి మురుగు గుంతలను పూడ్చివేయాలని, నీరు ఎక్కువగా నిల్వవున్న కుంటలలో ఆయిల్ బాల్స్ కానీ, కిరసనాయిల్ గాని, వేయాలని కొబ్బరిబొండాలు, పాడై పోయిన టైర్లు మొదలగువాటిని ఇంటి చుట్టూ ప్రక్కల వుంచకుండా చూడాలని అన్నారు. జ్వరం తో బాధపడుతున్న వారికి రక్తపూతలు తీయాలనీ రానున్న వర్షాకాలము లో అంటూ వ్యాధులు ప్రబలకుండా చూసుకోవడాని ముందస్తు ప్రణాళికలను ఏర్పాటు చేసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి కేంద్రం పరిధిలో సి సెక్షన్ కాన్పులు ఎక్కువగా అవుతున్నట్లు గుర్తించి సి సెక్షన్ కాన్పులను తగ్గించుటకై వైద్య ఆరోగ్య సిబ్బంది తల్లుల సమావేశంలో గర్భిణీ స్త్రీలకు మరియు వారి బంధువులకు సాధారణ ప్రసవాల వలన చేకూరే ప్రయోజనాలను వివరించాలని తెలిపారు. రానున్న వర్షాకాలము సీజన్ లో సిబ్బంది అందుబాటులో వుండాలని ప్రతి గర్భిణి స్త్రీ ని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం కొరకు ప్రోత్సహించాలని అన్నారు. మాతృ మరణాలు, శిశు మరణాలు జరగకుండా చూడాలని, ఆరోగ్య కేంద్ర పరిధిలో జరుగుతున్న గర్భస్రావాల పైన నిఘా ఉంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ సుధీర్ కుమార్, జిల్లా ఉప మాస్ మీడియా అధికారి కొప్పుప్రసాద్, ఎంపిహెచ్ఈఓ తోట శ్రీనివాస్,స్టాఫ్ నర్సులు, ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విత్తన రసీదులు, స్టాక్ రిజిస్టర్స్ సరిగా ఉండేలా చూసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి శశికాంత్

చెన్నారావుపేట మే 24 (సూర్య మేజర్ న్యూస్): విత్తన రసీదులు, స్టాక్ రిజిస్టర్స్ సరిగా ఉండేలా డీలర్స్ చూసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శశికాంత్ అన్నారు. శుక్రవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని డీలర్స్ తో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వానాకాలం సీజన్ లో డీలర్స్ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విత్తన రసీదులపై రైతుల సంతకాలు ఉండే విధంగా చూడాలని రసీదులను తప్పకుండా రైతులకు అందజేయాలని సూచించారు. లైసెన్సుల గడువు తేదీ ముగిసినట్లయితే వెంటనే రెన్యువల్ చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ అనుమతి ఉన్న విత్తనాలను మాత్రమే అమ్మకాలు చేపట్టాలని నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రఘుపతి, స్మిత, వినయ్, సంపత్, పలు గ్రామాల డీలర్స్ తదితరులు పాల్గొన్నారు.

## గిరి ప్రసాద్ ఆశయాలను సాధించాలి

### కట్టెబోయిన శ్రీనివాస్



గార్ల మే 24 మేజర్ న్యూస్ ( సూర్య ): స్వతంత్ర సమర యోధులు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు మాజీ రాజ్య సభ సభ్యులు నల్లమల్ల గిరి ప్రసాద్ 27వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో స్థానిక నల్లమల్ల గిరి ప్రసాద్ భవనంలో సీపీఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న పోతుల నరసింహారావు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ వర్ధంతి కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వైస్ ఎంపీపీ కట్టెబోయిన శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో గిరి ప్రసాద్ పాత్ర మరువలేనిదన్నారు.ఆయన కలలుగన్న సమసమాజ స్థాపన కోసం పోరాడినప్పుడే ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరన్న బీముడు ఎ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్ సత్యం ఉపేందర్ రెడ్డి రత్నం క్రాంతి అశోక్ మంగీలాల్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందే



## పట్టభద్రుల మళ్ళీ మోసపోవద్దు

### గుజ్జుల ప్రేమేంధర్ రెడ్డిని గెలిపించాలి

### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

స్టేషన్ ఘనపూర్, మే 24,మేజర్ న్యూస్(సూర్య): కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలు ప్రజలను మోసం చేసే పార్టీలేనని పట్టభద్రులు మళ్ళీ మోసపోకుండా బీజేపీ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేంధర్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కోరారు.శుక్రవారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయలేదని విమర్శించారు. గతంలో బీఆర్ ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకుని అప్పుల పాలు చేయడం జరిగిందన్నారు.అధికార పార్టీ తరుపున ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న గెలిచిన తరువాత సొంత పార్టీ ప్రభుత్వాన్ని ఏవిధంగా ప్రశ్నించగలడు పట్టభద్రులు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో పట్టభద్రులకు,నిరుద్యోగులకు న్యాయం చెయ్యని వారు ఇప్పుడు ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న రాకేష్ రెడ్డి ఏవిధంగా న్యాయం చేయగలడని ప్రశ్నించారు. పట్టభద్రుల,నిరుద్యోగుల సమస్యలపై ప్రశ్నించే గొంతుక బీజేపీ తరపున గుజ్జుల ప్రేమేంధర్ రెడ్డి అవుతాడని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హాయంనుంచి ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వరకు 2021 నుంచి 24 వరకు విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ ఇవ్వలేదని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందే నని పట్టభద్రులు ఈ విషయాన్ని గమనించి గుజ్జుల ప్రేమేంధర్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలోఎమ్మెల్సీ ఎన్నికల స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జి నలగం శ్రీనివాస్ ,పార్లమెంట్ ప్రభారి మురళీధర్ గౌడ్ , బీజేపీ రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ , పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, పార్లమెంట్ కో కన్వీనర్ ఇనుగాల యుగేంధర్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి,భూపాల పల్లి ప్రభారీ చిలుక విజయరావు,ఓబీసీ జిల్లా జనరల్ సెక్రెటరీ గాజుల సంపత్,స్టేషన్ ఘనపూర్ ఘన్పూర్ మండల అధ్యక్షుడు సట్ల వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి గోనెల శ్రీను, చిల్పూర్ మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్ యాదవ్,జిల్లా నాయకులు బూర్ల విష్ణు,గుర్రపు బాబు, బీజేవైఎం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలనుపాక శరత్ కుమార్ ,ఎస్సీ మోర్చ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి రడపాక ప్రదీప్,నీల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

### విద్యావంతులైన యువత కు సేవ చేసే అవకాశం కల్పించండి

### బీఆర్ఎస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పట్టణ ఇంచార్జ్ వీరేష్‌రావు

పరకాల, మే 24, మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరకాల పట్టణ ఇంచార్జ్ ఇంగిలి వీరేష్ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం పరకాల పట్టణంలో పలు వార్డుల లో ప్రచారం నిర్వ హించారు.ఈ సందర్భంగా వీరేష్ రావు మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ క్లస్టర్ ఇంచార్జ్లు నక్క చిరంజీవి, బొచ్చుబాబురావు,హమీద్, బండిరమేష్ గౌడ్ పాల్గొన్నారు.



# టిఆర్ఎస్ , కాంగ్రెస్ పాలనలో ఉద్యోగులు సంతృప్తిగా లేరు

### మాజీ మంత్రి ఈటల రాజేందర్

### బిజెపి సిద్ధాంతానికి పుట్టిల్లు పరకాల

### బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి




పరకాల , మే 24, మేజర్ న్యూస్: గత టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో గాని నేటి కాంగ్రెస్ పాలనలో గాని ఉద్యోగులు సంతృప్తిగా లేరని మాజీ మంత్రి ఈటెల రాజేందర్ అన్నారు. ఏ ఉద్యోగిని అడిగిన ఆ ప్రభుత్వాలపై అసహనం వెళ్లగకుతున్నారని తెలిపారు. శుక్రవారం పరకాల పట్టణంలోని మహాదేవ ఫంక్షన్ హాల్ లో వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈటల రాజేందర్ మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగుల డీఏలు చెల్లించకుండా మోసగించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత శాసనసభ ఎన్నికల ముందు మాకు ఓటేయండి అధికారంలోకి వస్తే డిఎ చెల్లిస్తామంటూ ఉద్యోగులకు హామీ ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత డి ఎ ఊసే ఎత్తడం లేదన్నారు. అమలు సాధ్యం కానీ అనేక హామీలు ఇచ్చి ఏ ఒక్కటి నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. కేవలం ఐదు నెలల్లో నే ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన పార్టీ ఏదైనా ఉంటే అది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని వ్యాఖ్యానించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని కొనసాగిస్తుందనే నమ్మకం లేదంటూ అభిప్రాయపడ్డారు. మోడీ అమిత్ షాల నాయకత్వంలో భవిష్యత్తులో తెలంగాణ లో అధికారం లోకి రావడం ఖాయమన్నారు. ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో పనిచేసే అన్ని వర్గాల ఉద్యోగస్తులకు, నిరుద్యోగుల సమస్యలకు సంబంధించిన పరిష్కార వేదిక శాసనమండలి అని అలాంటి శాసనమండలి లో ప్రవేశానికి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి పట్టభద్రులు అవకాశం కల్పించాలని పిలుపునిచ్చారు. 40 సంవత్సరాలుగా రాజకీయాలలో ఉంటూ ఎలాంటి అవినీతి ఆరోపణలు లేకుండా, ఒకే పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న ప్రేమేందర్ రెడ్డి లాంటి ప్రజాధరణ కలిగిన నాయకుడు శాసనమండలిలో ఉంటే 34 నియోజకవర్గాలలోని ప్రజల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయడమే కాకుండా కేంద్రం నుంచి మరిన్ని నిధులు తీసుకొచ్చి వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల పరిధిలో అభివృద్ధికి ముఖ్య భూమిక పోషించే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం బిజెపి పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి సిద్ధాంతానికి పరకాల పుట్టిల్లు అని ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి అన్నారు. సిద్ధాంతం కోసం కట్టుబడి పని చేసిన అనేకమంది నక్సలైట్ల దాడులకు గురై కొందరు మరణించగా అనేకమంది ఇబ్బందులు పడిన చరిత్ర ఉందన్నారు. అనేక సంవత్సరాలు పదవులు ఉన్నా లేకపోయినా అనేక కష్టనష్టాలను భరిస్తూ ఇక్కడి క్యాడర్ బిజెపి కోసం పనిచేస్తుందన్నారు. అలాంటి అనేక మందితో నాకు సత్సంబంధాలు ఉన్నాయన్నారు.డాక్టర్ సౌందరయ్య లాంటి ఎందరో నాయకుల స్ఫూర్తితో నేను పార్టీ కోసం కట్టుబడి పనిచేస్తున్నానన్నారు. 40 సంవత్సరాలుగా ఒకే పార్టీలో ఉంటూ కమిట్మెంట్ గా పనిచేస్తున్న నాకు పరకాల ప్రాంతానికి చెందిన పట్టభద్రులు ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మూడు జిల్లాలు 34 సెగ్మెంట్లలో అతి తక్కువ సమయంలో తిరగడం సాధ్యం కాలేకపోతున్నందున పరకాల ప్రాంతంలో ఆదరిస్తారని ఆశిస్తున్నాను అన్నారు. గత పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో డబుల్ డిజిట్ ఫలితాలు సాధిస్తామంటూ అందులో వరంగల్ పార్లమెంటు స్థానం అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నట్లు ప్రేమేందర్ రెడ్డి తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో మోడీ గాలి వీస్తుందని అది ఎమ్మెల్సీ ఎన్నికలకు సైతం అనుకూలంగా ఉందంటూ ధీమా వ్యక్తం చేశారు. ఇది కేవలం వేవ్ మాత్రమే కాదు రాష్ట్రంలో అనేక జాతీయ రహదారులు, రింగ్ రోడ్డు, రామప్ప గుడి యునెస్కో గుర్తింపు తేవడం, ములుగులో గిరిజన విశ్వవిద్యాలయం, వేయి స్తంభాల గుడి , రైల్వే నిర్మాణ పనులు, బీబీనగర్లో ఇంటర్నేషనల్ మెడికల్ ఇన్స్టిట్యూట్ తదితర అనేక అభివృద్ధి కార్యక్రమాలు నరేంద్ర మోడీ హయాంలో రాష్ట్రంలో చేపట్టడం జరిగిందన్నారు. మరోసారి కేంద్రంలో అధికారంలోకి బిజెపి ప్రభుత్వం రానుందన్నారు. తనను ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే మూడు జిల్లాలకు సంబంధించిన నిరుద్యోగ యువత లక్ష మందికి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, జాతీయ అధికార ప్రతినిధి మురళీధర్ రావు,బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసర విజయచందర్ రెడ్డి, పరకాల నియోజకవర్గ ఇన్చార్జి పగడాల కాళీ ప్రసాద్, పరకాల పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, రాష్ట్ర నాయకులు సిరంగి సంతోష్ కుమార్, జయంత్ లాల్, దేవునూరి మేఘనాథ్, మార్తా రాజభద్రయ్య, పరకాల నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# బాలుడు గౌతమ్ మృతికి మట్టి కోసం చెరువులో తవ్విన బావులే కారణం


### జిల్లా కలెక్టర్, ఎమ్మార్వో లకు వినతిపత్రం అందజేత

### బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలి

బయ్యారం మే 24 మేజర్ న్యూస్ (సూర్య): బయ్యారం మండల కేంద్రంలోని దామర చెరువులో గత సంవత్సరం ఫిబ్రవరి లో కొంతమంది అక్రమార్కులు మట్టి తొలకాలు జేసిబి సహాయంతో రాత్రి సమయంలో పెద్ద పెద్ద బావులు తీసి మట్టిని ట్రాక్టర్ లతో తొలుకొని విక్రయాలు చేయడం జరిగింది. ఆ విషయాన్ని అప్పుడే ఫోటోలతో సహా పారుదల శాఖ అధికారులకు ప్రస్తుత మహనది రిపోర్టర్ పంపడం జరిగింది. ఇటీవల కురిసిన భారీ వర్షానికి అక్రమార్కులు బావుల వలె గుంతలు తీసి మట్టిని రాత్రికి రాత్రే తరలించినవి వర్షపు నీటితో నిండిపోయి నివురు గప్పిన మృత్యువు కోరలు సాపుకొని 9వ,తరగతి చదువుతున్న బాలుడు జినక గౌతమ్( సుమారు15 సంవత్సరాలు)ను ఈ నెల 21 న బలితీసుకోవడం జరిగింది.సమాచారం తెలిసినా కూడా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఇరిగేషన్ శాఖ వారి అలసత్వం స్పష్టంగా కనిపిస్తోంది. బాలుడి మరణం తరువాత ఆ శాఖ డి. ఈ ని వివరణ కోరగా వారు ఇచ్చిన సమాచారం ఏమిటి అంటే గత సంవత్సరమే జేసిబి యాజమాన్యం పై స్థానిక పోలీస్ స్టేషన్లలో పిర్యాదు చేసి పిలిపించి మాట్లాడడటం జరిగిందని. అప్పుడు వారు మళ్ళీ చెయ్యం అని చెప్పారట.అసలు అక్రమ మట్టి రవాణకు అనుమతి లేదని వారు స్పష్టంచేశారు. అనుమతి లేకుండా చెరువులో ఇష్టారాజ్యంగా గుంటలు తీసిన వారిపై శాఖాపరమైన చర్యలు ఎందుకు తీసుకోలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. బాబు చనిపోయిన ప్రాంతంలో గతంలో ఒక మనిషి సునాయాసంగా నడిచి అవతలి ఒడ్డుకు చేరుకునే వీలుండేది.హాస్టల్ నుండి వచ్చిన విద్యార్థి స్థానిక చెరువు పై పాత అంచనా ఉంది.కానీ చెరువు మధ్యలో తీసిన బావులు (గుంతలు) వారికి అవగాహన లేదు.దానితో ఈత



కొట్టుతూ ముందుకు పోవడం వలన అక్రమార్కులు తీసిన గుంటలు( సుమారు రెండు గండాలు) తెలియక అందులో మునిగి చనిపోయాడు.దీనికి భాద్యత ఎవరు వహించాలి..? గుంటల సమాచారం గతంలో ఇచ్చినప్పుడు అధికారులు ఏమి చేశారు?మట్టి అక్రమ రవాణా చేసే వారికి వంత పాడారా..? ఏది ఏమైనా నిండు ప్రాణం బలైందిబాబు మరణానికి కారణమైన చెరువులో అనుమతి లేకుండా బావులు తీసిన అక్రమార్కులపై చర్య తీసుకొని ఆ కుటుంబానికి న్యాయం చెయ్యాలని స్థానిక ఎమ్మార్వో,జిల్లా కలెక్టర్ లకు తల్లిదండ్రులు పిర్యాదు ఇవ్వడం జరిగింది .జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సానుకూలంగా స్పందించి సమగ్ర దర్యాప్తు కు అదేశిస్తామని అన్నారు.అలాగే ప్రభుత్వం లో భాగస్వాములైనా, ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజా ప్రతినిధులు కూడా అక్రమార్కుల కు వ్యతిరేకంగా ఉండి, బాధితుల పక్షాన నిలబడి న్యాయం చేయాలని, అలాగే బాలుడు మృతి కారణమైన అనుమతి లేకుండా మట్టి కోసం బావులు తీసిన వారిపై,ఇరిగేషన్ అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు తప్పనిసరిగా చర్య తీసుకోవాలని, బాలుడి కుటుంబానికి న్యాయం చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.





# మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ కి పట్టభద్రులు బుద్ధి చెప్పాలి

**కాంగ్రెస్ ప్రభుత్వంలో బోనస్ కాస్త బోగస్ అయ్యింది; చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ అసత్యాలు, అబద్దాలు చెప్పి ప్రజలను నమ్మించడంలో రేవంత్ రెడ్డి దిట్ట**

**ప్రశ్నించే గొంతుకలను నొక్కుతున్న తారుమారు ( తీన్మార్) మల్లన్న; మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టీ రాజయ్య**

వేలేరు. మే 24 సూర్య న్యూస్ మోసపూరిత హామీలు ప్రకటించి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రులు తగిన బుద్ధి చెప్పాలని ఎమ్మెల్సీ ఎన్నికల స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కో ఆర్డినేటర్, చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్ సూచించారు. శుక్రవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వేలేరు మండలంలోని పీచర గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహారావు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్, స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టీ రాజయ్యతో కలిసి పట్టభద్రుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ధాన్యంపై ప్రకటించిన రూ.500 బోనస్ కాస్త బోగస్ అయ్యిందని ఎద్దేవా చేశారు. బోనస్ గంగలో పోను. అసలు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే దిక్కులేకుండా పోయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కరువు తెచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో హత్య రాజకీయాలు మొదలైయ్యాయని విమర్శించారు. పట్టభద్రులు ఆలోచించి మేధావి, నిబద్దత గల వ్యక్తి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టీ రాజయ్య మాట్లాడుతూ... అసత్యాలు, అబద్దాలు చెప్పి ప్రజలను నమ్మించడంలో సీఎం రేవంత్ రెడ్డి దిట్ట అన్నారు. తీన్మార్ మల్లన్న అలియాస్ తారుమారు మల్లన్న ఎమ్మెల్సీగా గెలవకముందే ప్రశ్నించే గొంతుకలను నొక్కుతున్నాడన్నారు. తన క్యూ న్యూస్ చానల్లో యువకులు వ్యతిరేకంగా కామెంట్లు చేస్తున్నారని కామెంట్ సెక్షను తొలగించారని అన్నారు. నైతికంగా తీన్మార్ మల్లన్న ఓటమిని పట్టభద్రులు ఎప్పుడో ఖాయం చేశారని జోస్యం చెప్పారు. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటే హామీ నేరవేర్చిందని, అదే ఉచిత బస్సు ప్రయాణమని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణంలో మహిళలు ఆలంకరణతో బస్సు ఎక్కితే దిగేటప్పుడు కూలీల మాదిరి బస్సు దిగుతున్నారని అన్నారు. ఇప్పటికైన పట్టభద్రులు, మేధావులు ఆలోచించి విజ్ఞత గల వ్యక్తి, విద్యా సమస్యలపై చట్టసభలో ప్రశ్నించే వ్యక్తి రాకేష్రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చాడ సరితరెడ్డి, వైస్ ఎంపీపీ సంపత్, గ్రామశాఖ అధ్యక్షుడు రాజు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇట్టబోయిన భూపతి రాజ్, కర్ర సోమిరెడ్డి, ఇట్టబోయిన సంపత్, కోయ్యడ మహేందర్, జోగు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి రైతులు మోసపోవద్దు

**వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి**

**మండల వ్యవసాయ అధికారి సుధాకర్**



మల్దూర్,24 మేజర్ న్యూస్ సూర్య: విత్తనాలు కొనుగోలు విషయంలో రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత వానకాలం పంటల సాగుకు రైతులు అవసరమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, గ్రామాల్లో రాత్రికి రాత్రి పుట్టుకచ్చిన విక్రయించే నకిలీ విక్రయదారులు నుండి కొనుగోలు చేయొద్దని,బిజీ శ్రీ పేరుతో చలామణి అవుతున్న ఏపీ పత్తి విత్తనాలకు జి ఈ ఏ సి అనుమతి లేనందున ఈ రకం విత్తనాలను అమ్మడం కొనడం నేరంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. నిర్ణీత ఫార్మాట్ లో ఉన్న సీడ్ లైసెన్స్ నెంబర్ జీఎస్టి నెంబర్ మొదలగునవి బిల్లు (రసీదు) అనగా దుకాణదారుని అడ్రస్ పేరు సీడ్ లైసెన్స్ నంబరు జీఎస్టి నంబరు ఉన్న రసీదును మాత్రమే రసీదుగా స్వీకరిస్తాం అన్నారు. కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదు తీసుకోవడం మన బాధ్యతగా భావించాలి అన్నారు. రసీదు పై విత్తన కంపెనీ పేరు విత్తన రకం పేరు లాట్ నెంబర్ గడువు తేదీ, డీలర్ సంతకం తప్పనిసరిగా ఉండాలని వెల్లడించారు.లూజుగా ఉన్న సంచులు పగిలిన ప్యాకెట్లు డబ్బాలో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదని రైతులకు సూచించారు. గడువు దాటిన విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోవద్దని, కొనుగోలు చేసిన విత్తన ప్యాకెట్ సంచి డబ్బాలపై సీల్ ఉందా లేదా అని సరి చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. విత్తన పాకెట్లపై ముద్రించిన సమాచారాన్ని బిల్లులో ఉన్న వివరాలతో సరిచూసుకోవాలి. బీటీ కాటన్ విత్తన ప్యాకెట్లపై జి ఈ ఏసి అప్రూవల్ నెంబర్ తేదీ సదరన్ జోన్ అనగా తెలంగాణ రాష్ట్రంలో సాగు చేయుటకు అనువైనదో కాదో విత్తన పాకెట్ పై ఉన్న సమాచారంలో సరి కోవాల్సిందిగా పునరుద్ఘటించారు. దాంతోపాటు విత్తన ప్యాకెట్ను బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవడం తద్వారా జన్యు స్వచ్ఛత లోపాల వల్ల లేదా మొలక శాతం తక్కువైనప్పుడు తగిన పరిహారం కోరే హక్కు రైతుకు ఉంటుందని పూర్తి విషయాలను ఈ సందర్భంగా వెల్లడించారు.



## ప్రశాంతంగా ముగిసిన పాలిసెట్ పరీక్షలు

స్టేషన్ ఘనపూర్, మే 24,మేజర్ న్యూస్(సూర్య): పాలిసెట్-2024 ప్రవేశ పరీక్షలు స్టేషన్ ఘన్పూర్ డివిజన్ పరిధిలోని రెండు కేంద్రాలైన ప్రభుత్వ పాలి టెక్నిక్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రశాంతంగా ముగిశాయి.ఈ సందర్భంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్, పాలిసెట్ కోఆర్డినేటర్ డా. పోచయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మొత్తం 60 మంది విద్యార్థులను కేటాయించగా 55 మంది పరీక్ష కి హాజరయ్యారని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 360 మందికి 338 విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ఈ పరీక్ష నిర్వహించామని తెలిపారు. విద్యార్థులకు పరీక్షా కేంద్రాలలో ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. పరీక్ష రాయడానికి హాజరైన విద్యార్థులను పోలీసుల సమక్షంలో పకడ్బందీగా తనిఖీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# రైతు సోదరులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన

**జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు**

నర్సింహుల పేట మే 24 సూర్య మేజర్ న్యూస్. మండల కేంద్రంతో పాటు పడమటి గూడెం,గ్రామ తండా పరిధిలోని విత్తనాలు కొనుగోలు విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు మాట్లాడుతూ1) లేబుల్ లేని విత్తనాలు కొనకూడదు.

2) లూజ్ విత్తనాలు కొనకూడదు.

లైసెన్స్ పొందినటువంటి డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి.

3) విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు లాట్ నెంబరు బ్యాచ్ నంబరు ఎక్స్పరీడేటు ఎమ్మార్పీ రేటు అన్ని చూసుకొని మాత్రమే కొనుగోలు చేయాలి.

4) విత్తనాలు కొన్న తర్వాత తప్పనిసరిగా రసీదు తీసుకోవాలి.






5) మనం కొనుగోలు చేసినటువంటి విత్తనాన్ని రసీదు మీద రాసిందా లేదా అనేది తప్పనిసరిగా చూసుకోవాలి.

6) విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత మొలక శాతంను చెక్ చేసుకోవాలి. సరిగ్గా రాని యెడల అధికారులను సంప్రదించవలెను.

7) ఏ పంట విత్తనమైన సరే పంట కోత అయిపోయే వరకు రసీదు ను జాగ్రత్తగా ఉంచుకోవలెను.

8)బయట తిరిగి అమ్మే వారి దగ్గర విత్తనాలు కొనుగోలు చేయకూడదు అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మంజు ఖాన్, వ్యవసాయ విస్తరణ అధికారి రామకృష్ణ, మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాలలు పునఃప్రారంభం కల్లా మరమ్మతులు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



భూపాలపల్లి రూరల్ మే 24,మేజర్ న్యూస్ సూర్య :ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న మరమ్మతులు పాఠశాలల పునఃప్రారంభం కల్లా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం అమ్మ ఆదర్శ పాఠశాలలలో కొనసాగుతున్న పనుల పురోగతిపై విద్యా, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయితి రాజ్, ఆర్ డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు, ఏపీఎంలలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మరుగు దొడ్లు ఖచ్చితంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, కిటికీలు, తలుపుల మరమ్మత్తులు చేయించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 420 పాఠశాలలో మౌలిక వసతుల కల్పన పనులు చేపట్టడం



జరుగుతుందని వాటి కోసం ఇప్పటి వరకు సుమారు 14 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలనీ పేర్కొన్నారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మరుగు దొడ్లు తప్పనిసరిగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని పాఠశాలలో చదివే విద్యార్థులను బట్టి అవసరమైనన్ని మరుగు దొడ్లు నిర్మాణానికి ప్రతి పాదనలు అందిస్తే ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా వాటిని పూర్తి చేయిస్తామని తెలిపారు.పాఠశాలలో మౌలిక వసతులు బాగైనట్లైతే విద్యార్థుల హాజరు సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు.ప్రతి పాఠశాలలో పనులు పూర్తి అయిన తరువాత వైట్ వాష్ వేసి అందనగా తయారు చేయాలని అన్నారు. ప్రతి పాఠశాలలో మిషన్ భగీరథ నీటి కనెక్షన్ ఏర్పాటు కొరకు మూడు రోజులలో ప్రతిపాదనలు అందించాలని ఆర్.డబ్ల్యూ.ఎస్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎంపీడీవో లు క్షేత్రస్థాయిలో పాఠశాలలను తనిఖీ చేయాలని మరుగు దొడ్లలేని పాఠశాలాల్లో నిర్మాణానికి అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న కేజీవిబి, మోడల్ స్కూల్ లలో కావలసిన మౌలిక వసతుల కల్పన కోసం పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి అంచనాలు తయారు చేసి అందిస్తే నిధులు మంజూరు చేస్తామని కలెక్టరు పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఈఓ రామ్ కుమార్, డి ఆర్ డి ఓ నరేష్, డిపిఓ నారాయణరావు, ఆర్ డబ్ల్యూ ఎస్ నిర్మల, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ మాల ధారణ ఎంతో పవిత్రం

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వాములకు బిక్ష



గణపురం మే 24 మేజర్ న్యూస్ సూర్య: హనుమాన్ మాల ధారణ ఎంతో పవిత్రమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని బుద్ధారం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణరావు, మండల జడ్పిటిసి గండ్ర పద్మ దంపతుల₹ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి మాలధారణ స్వాములకు భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గురుస్వామీ ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమం నిర్వహిం చారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు₹ స్వాములకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐయిత ప్రకాష్ రెడ్డి, ఆర్ ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ రామ్ నర్సింహారెడ్డి కాంగ్రెస్ జిల్లా నాయకులు అప్పం కిషన్ మండల నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

## మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అందరివాడు భూక్యా బాలు నాయక్

మహబూబాబాద్, రూరల్, మే 24,మేజర్ న్యూస్ (సూర్య): నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి సామజిక ఉద్యమ కారుడు ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అందరివాడు భూక్యా బాలు నాయక్ మేధావులను విద్యావంతులను కోరారు వారు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ రోజు మహబూబాబాద్, డోర్నకల్ మరియు ఇల్లందు నియోజక వర్గాలలో వారి యొక్క అనుచర గణంతో కలసి విస్తృతంగ ప్రచారం చేశారు ఈ యొక్క ఎన్నికల్లో మేధావులు విద్యావంతులు గ్రాడ్యుయేట్ ల సంపూర్ణ మద్దతు తీన్మార్ మల్లన్నకు పుష్కలంగా ఉన్నాయని మరియు మహబూబా బాద్ పార్లమెంటు పరిధిలోని ఏడుగురు శాసన సభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి లు అందరు మల్లన్న గెలుపు కోసం తీవ్రంగా కష్టపడుతున్నరన్నారు ఈ ఎన్నికల్లో మల్లన్న భారీ మెజారిటీతో విజయం సాధించి శాసన మండలిలో అడుగు పెడతారన్నారు, తద్వార వారు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అండదండలతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తారని పత్రిక విలేఖర్ల సమావేశంలో తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ప్రముఖ బిల్డర్ బాదవత్ రమేష్,



కాంగ్రెస్ పార్టి జిల్లా నాయకులు నర్సింగ శ్రీనివాస్ యాదవ్,యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్యా సంతోష్ నాయక్, నరసింగ తిరుమల్ యాదవ్ తదితరులు పాల్గోన్నారు

# తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టితో గెలిపించండి



పరకాల, మే 24, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్యే అభ్యర్థి తీన్మార్ మల్ల న్న కు ఓటు వేసి భారీ మెజార్టితో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నేతలు పిలుపు నిచ్చారు. శుక్రవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపు మేరకు పరకాల ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆధ్వ ర్యంలో పరకాల పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో ప ట్టణ ఇంచార్జ్ మాదన్నపేట సర్పంచ్ గుండపు చరణ్ పటేల్, డాక్టర్ మడికొండ శ్రీను, కౌన్సిలర్ మడి కొండ సంపత్ కుమార్, సమన్వయ కమిటీ సభ్యు లు పావుశెట్టి వెంకటేశ్వర్లు, రంజాన్ అలీ, కొక్కిరాల స్వాతి తిరుపతి రావు, ఎండి అలీ, మచ్చ సుమన్, గోవిందు సురేష్, రవీందర్, పసుల శ్రీను, దిలీప్, కందుకూరి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి



రాయపర్తి మే 24(మేజర్ న్యూస్ సూర్య): మోటారు బాగు చేస్తుండగా ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి సంఘటన మండలంలోని కృష్ణాపురం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది మృతుని బంధువులు స్థానిక ఎస్సై వడ్డే సందీప్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన కులుసోత్ మూన్యా నాయక్ అనే వ్యక్తి తనకు ఉన్నటువంటి వ్యవసాయ బావిలో మోటారు నడకపోవడంతో దాన్ని సరి చేసే క్రమంలో షెడ్డు లోకి దిగిన మూన్య నాయకు మోటార్ను సరి చేస్తుండగా పైనున్న పెద్ద బండ రాయి పడడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యి బావిలో పడి అక్కడికక్కడే మృతి మృతిచెందినట్లు వారు తెలిపారు బావిలో నీరు ఎక్కువ శాతం ఉండడంతో స్థానిక ఎస్సై సందీప్ సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులు ఫైర్ సిబ్బంది సహాయంతో మృతదేహాన్ని పైకి తీశారు మూన్యానాయక మృతితో గ్రామంలో విషాదఛాయలు ఆలము కున్నాయి అందరితో కలిసి మెలిసిగా ఉండే మూన్యా నాయక్ ఒక్కసారిగా ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందడంతో గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు మృతునికి భార్య సోమక్క ఇద్దరు కుమారులు కలరు మృతుని పెద్ద కుమారుడు నవీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై సందీప్ తెలిపారు

## గ్రామాలలో బిజెపి నాయకుల ఇంటింటి ప్రచారం

### ఎమ్మెల్సీ అభ్యర్థి అధిక మెజార్టీతో గెలిపించాలి

### కౌన్సిలర్ పూర్ణాచారి



పరకాల రూరల్ మే 24 మేజర్ న్యూస్: వరంగల్ – ఖమ్మం – నల్గొండ –పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజా ర్టీతో గెలిపించాలని ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు బెజ్జంకి పూర్ణ చారి అన్నారు. శుక్రవారం పరకాల మండలం నాగారం పైడిపల్లి వెంక టాపురం హై బోత్ పల్లి లక్ష్మీపురం మలకపేట గ్రామాలలో బిజెపి మండల అధ్యక్షులు ముఖ్య దేవేందర్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఇంటి వద్దకు వెళ్లి బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మొదటి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పూర్ణాచారి హాజరై ఇంటింటి ప్రచా రంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, పరకాల రూరల్ అధ్యక్షుడు ముష్క దేవేందర్, మచ బోయిన బాబు, సంఘం రామకృష్ణ, బిక్షపతి, రెడ్డిగారు, మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

### బిఆర్ఎస్ లీగల్ సెల్ నాయకులు




హన్మకొండ టౌన్, మే 24, మేజర్ న్యూస్ : భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని న్యాయవాదుల సంఘం గ్రాడ్యుయేట్స్ కు విజ్ఞప్తి చేస్తుందని న్యాయవాదుల సంఘం రాష్ట్ర నాయకులు, భారత రాష్ట్ర సమితి,రాష్ట్ర సీనియర్ నాయకులు, ఉద్యమకారుడు తాళ్లపల్లి జనార్దన్ గౌడ్, బి ఆర్ ఎస్ లీగల్ సేల్ అధ్యక్షులు గుర్రాల వినోద్ కుమార్, జనరల్ సెక్రెటరీ శివరాజ్ కుమార్ ప్రెస్ క్లబ్ మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 34 నియోజకవర్గాల్లో పట్టబద్రులు ఆచితూచి ఎంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆరు గారెంటీలు 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఆరు నెలలలో ప్రజల వ్యతిరేకత చురగున్నదని ఈ సందర్భంగా తెలిపారు. రేవంత్ ప్రభుత్వం లో అందరికీ అన్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో కేంద్ర పార్టీలైన కాంగ్రెస్ పార్టీ,భారతీయ జనతా పార్టీ విఫలమైనాయని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలో భాగంగా 420 హామీలలో ఒకే ఒకటి ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏది కూడా నెరవేరలేదన్నారు. ఇప్పటి ప్రభుత్వం రైతుల నోట్లో మన్ను కొట్టిందని,నీళ్ల లేవు, కరెంటు లేదు ప్రజలు నానావస్థ పడుతున్నారన్నారు.ఈ పరిస్థితుల్లో ప్రశ్నించే గొంతు అయినా యువ నాయకుడు రాకేష్ రెడ్డి గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని వరంగల్ బారాస లీగల్సేల్ సంఘం డిమాండ్ చేస్తుంది. రాకేష్ రెడ్డి గెలుపు ఖాయమైంది. మెజారిటీ లక్ష్యంగా గ్రాడ్యుయేట్స్ పనిచేయాలని న్యాయవాదుల సంఘం విజ్ఞప్తి చేసింది.బిట్స్ బిలాని లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి విదేశాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి అక్కడే ఉన్నత కంపెనీలో ఉద్యోగం సంపాదించి,తన రాష్ట్రానికి, జిల్లా కు,తన గ్రామానికి సేవ చేయాలనే సంకల్పంతో ఇక్కడికి విచ్చేసి అనేక సేవా కార్యక్రమాలు చేసినటువంటి వ్యక్తి, ఉన్నత విద్యావంతుడు మేధావి అయిన వ్యక్తికి పట్టభద్రులంతా పట్టం కట్టాలని అన్నారు.ఇందులో పార్టీ ఇంచార్జి నారదాసు లక్ష్మన్, రంజిత్, వసంత్, ఉపాధ్యక్షులు శ్రీరామ్, కిరణ్ కుమార్, వేణు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష



మహబూబాబాద్, టౌన్, మే 24, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ లలో మూడు సంవత్సరాల ఇంజనీరింగ్ కోర్సులతో పాటు, వ్యవసాయ డిప్లొమా, వెటరినరీ డిప్లొమా కోర్సు లలో ప్రవేశం కొరకు ఈరోజు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1-30 గంటల వరకు నిర్వహించిన పాలీసెట్ - 24 ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్షకు మహబూబాబాద్ పట్టణంలో (6) పరీక్షా సెంటర్ లలో బాలురు 887, బాలికలు 722 మొత్తం 1609 మంది విద్యార్థులకు గాను బాలురు 784, బాలికలు 645 మొత్తం 1429 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పర్యవేక్షణలో సాంకేతిక విద్యాశాఖ జిల్లా కో ఆర్డినేటర్ డి. శోభారాణి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి. రాజు, ప్రత్యేక పరిశీలకులుగా ఎం. చంద్ర ప్రకాష్ (సాంకేతిక విద్యా శాఖ), ఏం. శ్రీ రాములు (విద్యా శాఖ), యు.నర్సయ్య(రెవిన్యూ శాఖ), యాకుబ్ రెడ్డి (పోలీస్ శాఖ) పాల్గొన్నారు.

# ముగిసిన ఏఎస్ఓల గ్రామీణ ప్రాంతాల పర్యటన



### చివరి రోజు పశుసంవర్ధక శాఖ పై అవగాహన

గణపురం మే 24 మేజర్ న్యూస్ సూర్య: ఐదు రోజుల గ్రామీణ స్థాయి పర్య టన కోసం ఆరుగురు ఏ ఎస్ ఓ లు పాయల్, మేఘా భారతి, రిషి రాజ్, పూజా సింగ్, శివం కందేల్వాల్, జై ప్రకాష్ లు రాగ శుక్రవారం తో ముగిసింది. శుక్రవారం పశువర్ధక శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెల్పూర్ పశు వైద్యాధికారి డాక్టర్ గంట పవన్ కుమార్ రెడ్డి వారికి పశువర్ధక శాఖ లో పనితీరు విధానం, ప్రభుత్వ పథకాలు, వాటి ఉపయోగాలను వివరించారు. అనంతరం గ్రామపంచాయతీలో వారిని ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏఎస్ఓలు మాట్లాడుతూ ఐదు రోజుల పర్యటన విజయవంతంగా పూర్తి చేశామని, గ్రామపంచాయతీ సిబ్బంది చాలా సాయం చేశారని, మంచి భోజన సదుపాయం కల్పించారని సంతోషం వ్యక్తం చేశారు. గ్రామస్థాయి స్టడీలో చాలా విషయాలు తెలుసుకున్నామని, గ్రామీణ స్థాయి వాతావరణన్ని పరిశీలించామని ఈ అవగాహనను తమ ఉద్యోగ సమయంలో ఉపయోగిస్తామని తెలిపారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శులు హరిచంద్ర రెడ్డి, ముక్కెర హేమంత్ గౌడ్, కారోబార్ రఘు, వేణు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులున్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం చేయాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మే 24 మేజర్ న్యూస్ :జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు అన్నారు. భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జూన్ 8 న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసులను పరిష్కారం చేయడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా అన్నారు జిల్లాలోని పోలీసు అధికారులతో శుక్రవారం సమన్వయ





సమావేశం నిర్వహించారు. ప్రజల్లో ద్వేష భావాలను తగ్గించి కేసుల్లో రాజీ మార్గాన్ని అలవాటు చేయాలని అన్నారు. రాజీ మార్గమే రాజా మార్గం అని ప్రజల్లో నింపాలని, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పోలీసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రా రావు , జిల్లా ఎక్సయిజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ , డి ఎస్ పీ లు సంపత్ రావు , నారాయణ , ఎస్సై లు, సీఐలు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## తేలుకాటుతో బాలుడు మృతి



హసన్ పర్తి, మే 24, మేజర్ న్యూస్ : ఎల్క తుర్తి మండల పరిధిలోని దామెర గ్రామానికి చెంది న ఠాకూర్ శ్యాంసింగ్ కుమారుడు ఠాకూర్ కిషన్ సింగ్ అనే బాలు డు తన తండ్రికి వ్యవ సాయ పనులలో సహాయ చేయడం కోసం బోడ గుట్ట వద్దకు వెళ్లాడు. అక్కడ ఆరబోసిన వడ్లపై కప్పిన పరదాలను తొలగించే క్రమంలో కిషన్ సింగ్ ను తేలు కాటు వేసింది. దీనిని గమనించిన తండ్రి హాస్పిటల్ కి తరలించగా కిషన్ సింగ్ మృతి చెందాడు. కిషన్ మృతితో దామెర గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## గోవా ఇంటర్నేషనల్ మార్షల్ ఆరట్స్ ఛాంపియన్షిప్ 2024 ఎండి ఇర్ఫాన్ గోల్డ్, సిల్వర్ మెడల్స్



హన్మకొండ టౌన్, మే24, మేజర్ న్యూస్ : యూనివర్సల్ 369 షోటో కాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా గోవా ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్నేషనల్ మార్షల్ ఆరట్స్ చాంపియన్షిప్ కరాటే పోటీలు రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సినీ హీరో సుమన్ తల్వార్ పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ పోటీలలో నేపాల్, కువైట్ ,సౌత్ ఆఫ్రికా, జపాన్, శ్రీలంక బాంగ్లాదేశ్ ,కెనడా, ఇరాక్, ఫ్రాన్స్ ,ఇండోనేషియా, యుగాండా యూఏఈ తదితర సుమారు 16 దేశాల నుండి 3,000 మంది క్రీడాకారులు పాల్గొన్నారు . ఈ పోటీలలో వరంగల్ బిఎంఆర్ అకాడమీ విద్యార్థి 'ఎండి ఇర్ఫాన్' కుమిటి విభాగంలో బంగారు పతకం వ్యక్తిగత కటా పోటీలో సిల్వర్ మెడల్ సాధించి తన సత్తా చాటాడు. గోల్ సిల్వర్ మెడల్స్ సాధించిన ఇర్ఫాన్ కు అకాడమీ ప్రెసిడెంట్ బండారి సంతోష్, కార్యదర్శి కర్ర వెంకటేష్ కుంగ్ ఫు మార్షల్ ఆరట్స్ ఫౌండర్ గ్రాండ్ మాస్టర్ సదానందం గోల్డెన్ కిడ్స్ స్కూల్ కరస్పాండెంట్ సుజాత, ప్రిన్సిపాల్ మాధవి, సిబ్బంది అభినందనలు తెలిపారు.

# పట్టభద్రులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలి

### బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బెజాడి బీరప్ప

బచ్చన్నపేట మే-24 (మేజర్ న్యూస్ సూర్య): ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని మండల కేంద్రములో బిజెపి నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమములో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ బెజాడి బీరప్ప పాల్గొని మాట్లాడారు.ఉన్నత ఆదర్శ భావాలు కలిగిన వ్యక్తి విద్యావంతులు, నిజాయితీ పరులు నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాన్ని త్యాగం చేసిన విలక్షణ రాజకీయ నాయకుడు ప్రేమేందర్ రెడ్డి గారిని పట్టభద్రులు ఆశీర్వదించాలని కోరారు. అందరికి సుపరిచితులు, 40 ఏళ్లుగా రాజకీయాల్లో క్రియాశీలంగా ఉండి, పోటీ పడుతున్న అభ్యర్థుల్లో అన్ని సమస్యలపై అవగాహన ఉన్న ఏకైక వ్యక్తి, ప్రేమేందర్ రెడ్డి గారు మాత్రమే అని వారు తెలియచేసారు. నేడు జనగామ జిల్లాల్లో నిరుద్యోగం విలయతాండవం చేస్తుందని టీఆర్ఎస్ ,కాంగ్రెస్ పార్టీలు యువతను మోసం చేశాయని వారు ఆరోపించారు. కాబట్టి విజ్ఞులైన పట్టభద్ర పట్టభద్రులు ఆలోచించి విలువైన ఓటు హక్కును గుజ్జుల కే వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు కూరెల్ల వెంకట్ రెడ్డి. పెండెం నాగేష్, తదితరులు పాల్గొన్నారు.



# నెల రోజులుగా కరెంటు తీగలు తెగిపడ్డ పట్టించుకోని విద్యుత్ మండల అధికారులు

### అన్న శీర్షికకు స్పందించిన విద్యుత్ అధికారులు

నర్సింహుల పేట మే24 సూర్య మేజర్ న్యూస్ నెల రోజులుగా కరెంట్ తీగలు పడ్డ పట్టించుకోని విద్యుత్ మండల అధికారులు అన్న శిష్కకు స్పందించినవిద్యుత్ అధికారులు. మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో నెల రోజులుగా వ్యవసాయానికి విద్యుత్ రాక ఇబ్బంది పడుతున్న రైతులు రాంపెల్లి రమేష్, రాంపెల్లి అశోక్, సిలువేరు బుచ్చయ్య, మెరుగు రవి, గాడి పెళ్లి వెంకన్న, బేతమల్ల రాములు, బేతమల్ల వెంకన్న, గండు వెంకన్న, మెరుగు రామ్మూర్తి, గండు లచ్చయ్య, బానోత్ జామ, బేతమల్ల ఉప్పలయ్య, కాశమల్ల యాక స్వామి వీరి ఇరుగురికి వచ్చే విద్యుత్ తీగలు తెగి నెల రోజులు గడుస్తున్న సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన మా సమస్యను పట్టించుకుంటలేరని సూర్య లో వచ్చిన వార్తకు స్పందించిన మండల విద్యుత్ అధికారులు రైతులకు ఉపయోగపడే విద్యుత్ సరి చేయడం జరిగిందని అందువలన మండల విద్యుత్ అధికారులకునెల రోజులు గా కరెంటు తీగలు తెగిపడ్డ పట్టించుకోని విద్యుత్ మండల అధికారులు.అన్న శీర్షికకు స్పందించిన విద్యుత్ అధికారులు. నర్సింహుల పేట మే24 సూర్య



మేజర్ న్యూస్ నెల రోజులుగా కరెంట్ తీగలు పడ్డ పట్టించుకోని విద్యుత్ మండల అధికారులు అన్న శిష్కకు స్పందించినవిద్యుత్ అధికారులు. మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో నెల రోజులుగా వ్యవసాయానికి విద్యుత్ రాక ఇబ్బంది పడుతున్న రైతులు రాంపెల్లి రమేష్, రాంపెల్లి అశోక్, సిలువేరు బుచ్చయ్య, మెరుగు రవి, గాడి పెళ్లి వెంకన్న, బేతమల్ల రాములు, బేతమల్ల వెంకన్న, గండు వెంకన్న, మెరుగు రామ్మూర్తి, గండు లచ్చయ్య, బానోత్ జామ, బేతమల్ల ఉప్పలయ్య, కాశమల్ల యాక స్వామి వీరి ఇరుగురికి వచ్చే విద్యుత్ తీగలు తెగి నెల రోజులు గడుస్తున్న సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన మా సమస్యను పట్టించుకుంటలేరని సూర్య లో వచ్చిన వార్తకు స్పందించిన మండల విద్యుత్ అధికారులు రైతులకు ఉపయోగపడే విద్యుత్ సరి చేయడం జరిగిందని అందువలన మండల విద్యుత్ అధికారులకు ఏ ఈ పాండు నాయక్, లైన్మెన్ మంగీలాల్లకు వారి సిబ్బందికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు: ఎస్ఐ అనిల్ కుమార్



## రైతులకు మేలు రకం విత్తనాలు అందించాలి అగ్రికల్చర్ ఆఫీసర్ కవిత

అయినవోలు మేజర్ న్యూస్ సూర్య మే (24) హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని రానున్న ఖరీఫ్ సీజన్ గాను అయినవోలు మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాప్స్ యజమానులచే అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ కవిత మాట్లాడుతూ ఎమ్మార్పీ దాటి అమ్మితే చట్టపరమైన చర్యలకు గురి అవుతారని అదేవిధంగా షాపులో గడువు తీరిన విత్తనాలు ఉంటే తగిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు షాపు నందు స్టాక్ బోర్డు స్టాక్ రిజిస్టర్లు బిల్ బుక్స్ అగ్రికల్చర్ ఆఫీసర్ తో సంతకాలు చేసిన తర్వాతనే రైతులకు అమ్మకాలు చేయాలని అన్నారు , అయినవోలు మండల ఎస్సై అనిల్ కుమార్ మాట్లాడుతూ ఎక్కడైనా పరిమిషన్ లేని బీటి విత్తనాలు అమ్మినట్లు తెలిసినచో మాకు వివరాలు అందించాలని అన్నారు రైతులకు మేలు రకమైన విత్తనాలు అందించి రైతులకు మంచి దిగుబడులు వచ్చే విధంగా చూడాలని అన్నారు , సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ చట్టాలకు లోబడి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని అన్నారు, ఈ



కార్యక్రమంలో ఏఈవోలు విశ్వభాను హీన అశ్రిన్ సువర్ణ లక్ష్మి ఫర్టిలైజర్ పెండ్లి తిరుపతి రెడ్డి కీర్తి సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ డీలర్ కొట్టం మోహన్ రెడ్డి ఓం శ్రీ ఫర్టిలైజర్ అమరవాది చేరాలు తోపాటు అయినవోలు మండల డీలర్స్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు



గార్ల మే 24 మేజర్ న్యూస్ ( సూర్య ): ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరిక్షలు ప్రారంభమైన నేపథ్యంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్యకరమైన ఇబ్బందులు కలగకుండ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పరిక్ష కేంద్రంలో ఆరోగ్యశాఖ సిబ్బందితో పాటు మెడికల్ క్యాంపు కి కావలసిన మందులతో పాటు వైద్య పరికరాలను ఏర్పాటుచేసినట్లు వైద్య అధికారి డాక్టర్ రాజ్ కుమార్ జాధవ్ తెలిపారు. విద్యార్థులకు ఆరోగ్యశాఖ తరుపున ఏటువంటి సహకారం కావాలన్న తెలియజేయాలని విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్ద లేదా పరిక్ష రాస్తూన్న సమయంలో ఎటువంటి ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తిన వెంటనే అందుబాటులో ఉన్న వైద్య సిబ్బందిని సంప్రదించి చికిత్స పొందాలని కళాశాల ప్రిన్సిపల్ గోవింద రావు ను కోరారు. ఈ కార్యక్రమం కళాశాల పోలీసు వైద్య సిబ్బంది పాల్గోన్నారు.

## మనస్థాపంతో పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య

చిట్యాల ,మే 24 ,మేజర్ న్యూస్:మండలంలోని బావు సింగ్ పల్లి గ్రామానికి చెందిన ఓ మహిళ కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది పురుగుల మం దు తాగి ఆత్మహత్య చేసు కున్న ఘటన శుక్రవారం జరిగిం ది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. బా వు సింగ్ పల్లి గ్రామానికి చెందిన బండి మమత (28) భర్త రాజ్ కుమార్ తో గొడవలు జరుగు తున్నాయి. మూడు రోజుల క్రి తం మమత రాజకుమార్ దం పతులు కలిసి వారి బంధువుల ఇంట్లో జరిగిన శుభ కార్యక్ర మానికి వెళ్లి శుక్రవారం. ఇంటికి తిరిగి వచ్చారు. ఇంటికి తిరిగి వచ్చిన భర్త రాజ్ కుమార్ భా ర్య ను మందలించడంతో ఇం ట్లో ఎవరు లేని సమయంలో మనస్థాపన చెంది పురుగుల మందు తాగుతున్నట్లు తల్లి లలితకు ఫోన్ ద్వారా చెప్పింది. కుటుంబ సభ్యులు వచ్చి చూసే సరికి మమత మృతి చెందింది. మృతురాలికి కుమారుడు, కూ తురు ఉన్నారు. మృతురాలు తల్లి లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

## గ్యాస్ లీక్‌తో ఇల్లు దగ్ధమైంది



పెద్దవంగర 24 సూర్య మేజర్ న్యూస్: గ్యాస్ లీకై మంటలు ఎగిసి పడడంతో ఇల్లు దగ్ధమైన ఘటన మండలంలోని చిన్నవంగర గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఆర్ఐ లష్కర్, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన యాసారపు మల్లయ్య ఇంట్లో ఉదయం రోజు వారిగా వంట పనులు చేసేందుకు గ్యాస్ స్టవ్ ను అంటించడంతో గ్యాస్ ఒక్కసారిగా లీకై పెద్ద ఎత్తున మంటలు ఎగిసి పడడంతో గృహోపకరణ వస్తువులు, దుస్తువులు, ఇంట్లోనీ బియ్యం, పల్లి కాయ, రూ.50వేల నగదు, ఆధార్, భూమి పట్టాపుస్తకాలు మంటల్లో దగ్ధమైనట్లు తెలిపారు. అధికారులు సకాలంలో ఆదుకోవాలని ఎదురుచూస్తున్నారు గ్యాస్ ఏజెన్సీ ద్వారా సిలిండర్ లీకై ఇల్లు దగ్ధమైనందున సిలిండర్ పై ఉన్న ఇన్సూరెన్స్ ను త్వరగా ఏర్పాటు చేయాలని స్థానికులు కోరినారు

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



పెద్దవంగర 24 సూర్య మేజర్ న్యూస్: మండలంలోని కోరిపల్లి గ్రామానికి చెందిన తాళ్లపేల్లి నవీన్ ఇటీవల మృతి చెందడంతో మృతుని డిగ్రీ స్నేహితులు మృతుని చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి, రూ. 11వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మృతుని కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు అనుమాండ్ల ప్రవీణ్ రెడ్డి, బొమ్మెర యాకాంబ్రం, కక్కర్ల రాజశేఖర్, మేడుదుల అశోక్, మచ్చ సతీష్, శీలం భాస్కర్, మామిడాల యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## బచ్చన్నపేటలో ఘనంగా కొమ్మూరి పెళ్లిరోజు వేడుకలు



బచ్చన్నపేట మే-24 (మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రము లోని ఘనంగా కొమ్మూరి ప్రతాపరెడ్డి అరుణ పెళ్లిరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టి నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి ఎంపీటీసీ పుష్ప బాలకిషన్ గౌడ్ ఎంపీటీసీ అల్వాల రాధా ఎల్లయ్య మాజీ ఎంపీపీ వేముల బాలరాజ్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి నారం రెడ్డి ఈదులకంటి వెంకట్ రెడ్డి గుర్రం బాలరాజు, దిడ్డిగ రమేష్, పెద్ద చిట్టి మోహన్ రెడ్డి, పాతూరి రామ్మోహన్ రెడ్డి ,దేవరకొండ రమేష్, పులిగిల్ల కనకయ్య ,పంది పెళ్లి ఎల్లారెడ్డి, కొత్తపెల్లి కిరణ్, దాచేపల్లి రాజయ్య, ఎండి ఆసం కంటెం కర్ణాకర్ పోచంపల్లి శ్రీనివాస్ బుర్ర బాలమని పెనుమెల్లి వెంకటేష్ , కూరెళ్ళ వెంకటరెడ్డి ,గంధమల్ల జంపయ్య , మహమ్మద్ యూసుఫ్ , సూత్రామే రామకృష్ణ , నీలం మల్లేశం పురాణం శ్రీనివాస్ , గుంటిపల్లి హరిరాములు, గోలి బుచ్చిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ సెక్షన్ అధికారుల పర్యటన ఉద్యోగులకు ఎంతో స్ఫూర్తిదాయకం

**జిల్లా కలెక్టర్ భావిష్ మిశ్రా**

**ప్రభుత్వ పథకాలు అమలుపై క్షేత్రస్థాయిలో పరిశీలించాం**

**అసిస్టెంట్ సెక్షన్ అధికారుల బృందం**



భూపాలపల్లి రూరల్ మే 24 మేజర్ న్యూస్ సూర్య : అసిస్టెంట్ సెక్షన్ అధికారులు గ్రామస్థాయి పర్యటన ఉద్యోగులకు ఎంతో స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. జిల్లాలో 5 రోజుల పర్యటకు విచ్చేసిన కేంద్ర అసిస్టెంట్ సెక్షన్ అధికారుల బృందంతో శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా మాట్లాడుతూ ఈ నెల 20 వ తేదీ నుండి 24వ తేదీ వరకు 27 మంది అధికారులు జిల్లాలోని భూపాలపల్లి, కాటారం, మహాదేవపూర్, ఘన్ పూర్, రేగొండ మాండలాల్లోని గొర్లవీడు, గంగారం, కాళేశ్వరం, చల్ప్వూర్, కొడవటంచ గ్రామాల్లో పర్యటించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో పరిశీలించారని పర్యటన ఎలా ఉంది, ఏమేమి అంశాలు గమనించారని అడిగి తెలుసుకున్నారు. మారుమూల గ్రామలున్న జిల్లాలో పర్యటించి ప్రజల జీవన స్థితిగతులు, ఆర్థిక అంశాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించుకోవడం చాలా సంతోషమని అన్నారు. వివిధ రాష్ట్రాల నుండి మారుమూల జిల్లాకు పర్యటనకు విచ్చేసినందుకు ఆయన అధికారులను అభినందించారు. 2023 సంవత్సరం జులై వచ్చిన భారీ వర్షాల వల్ల మొరంచపల్లి, వెంకటేశ్వర్లు పల్లి గ్రామాల్లో చెరువులు దెబ్బతిన్నాయని మరమ్మతులు కు 69 కోట్లు మంజూరు అయ్యాయని, త్వరలో పనులు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నుండి మహాదేవపూర్, కాటారం, మహా ముత్తారం మండలాలకు గోదావరి నది నుండి నీటిని తరలించి వ్యవసాయానికి సమృద్ధిగా నీరు అందించేందుకు చెరువులను నింపానున్నమని తెలిపారు.

## కేంద్ర బృందం పరిశీలన

జిల్లాలో 5 రోజులు పర్యటన ఎంతో సంతృప్తినిచ్చిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో తెలుసుకునే అవకాశం కలిగిందని, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అధికారులు పర్యటనకు మంచి ఏర్పాట్లు చేసారని, తమ పర్యటనలో ప్రజలు చక్కటి సహకారం అందించి లబ్దిపొందిన పథకాల గురించి తెలిపారని అధికారుల బృందం తెలిపారు. ఈ సమావేశంలో డిపిఓ నారాయణ రావు, డా మర్రి చెన్నరెడ్డి మానవ వనరుల విభాగం ప్రోగ్రాం మేనేజర్ కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో మంచినీటి ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు

**మంచినీటి సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోండి**

**జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా**



భూపాలపల్లి రూరల్ మే 24,మేజర్ న్యూస్ సూర్య:జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు, సిబ్బంది సౌకర్యార్థం మంచినీటి ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేసామని ,ఈ సౌకర్యాన్ని ప్రజలు సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో వెయ్యి లీటర్ల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్ లో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ప్రతి రోజు ప్రజలు వస్తుంటారని, వారితో పాటు సిబ్బందికి ఉపయోగపడేందుకు వీలుగా మంచినీటి ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంచినీటిని దుర్వినియోగం చేయొద్దని ఆయన సూచించారు. పర్యవేక్షణ చేయాలని ఏఓ కు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**ప్రైవేటు పాఠశాలలను కాపాడుకునే బాధ్యత తీసుకుంటా**

**టీచర్లు దేశానికి మానవ వనరులను అందిస్తున్నారు**

**వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న**

హనుమకొండ టౌన్, మే 24, మేజర్ న్యూస్ : ప్రైవేటు టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అని వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అన్నారు. శుక్రవారం హనుమకొండ హంటర్ రోడ్డులోని కోడెం ఫంక్షన్ హాల్ లో వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టబద్దల ప్రవేట్ టీచర్ల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న హాజరై మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు ఓటర్ల మీద కత్తులు పెట్టి ఓట్లు వేయించుకొని గెలుపొందిన సంస్కృతి కొనసాగింది కానీ కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన తర్వాత ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు కొనసాగుతున్నాయని అన్నారు. తను ఎమ్మెల్సీగా గెలిస్తే మొదటగా ప్రైవేటు టీచర్లకు ఎమ్మెల్సీ ఫండ్ నుండి హెల్త్ కార్డులు ఇస్తానని హామీ ఇచ్చారు. గతంలో తనను ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ఎన్ని పదవులు ఆశ చూపిన ప్రజల గొంతుకనై ప్రశ్నించాను కానీ అమ్ముడు పోలేదని అన్నారు. రాజకీయాల్లోకి వచ్చేవారు ఆస్తులు సంపాదించుకోవడానికి వస్తారు కానీ తాను పోటీ చేసే ముందే తన ఆస్తులను ప్రభుత్వానికి రాసిచ్చానని తెలిపారు. నిరుద్యోగుల, ఉద్యోగుల, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి మండలిలో ప్రశ్నించే గొంతుకనై పనిచేస్తానని తనకు అవకాశం కల్పించాలని కోరారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఆశీర్వదించినట్లుగానే ఎమ్మెల్సీగా మల్లన్నను ఆశీర్వదించి మండలికి పంపించాలని కోరారు. ముఖ్యమంత్రికి వరంగల్ జిల్లా మీద ప్రత్యేక దృష్టి ఉంది రెండో రాజధానిగా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం వరంగల్ జిల్లాను అనాధగా వదిలేసి ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించలేదని అన్నారు. ఎమ్మెల్సీగా మల్లన్నను గెలిపిస్తే ప్రజా గొంతుకై మండలిలో ప్రజా సమస్యలపై మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, ప్రవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు , టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**బాగా చదివితే. అవకాశాలు అందివస్తాయి..**

**కష్టపడి చదివి తల్లిదండ్రుల జిల్లా పేరు నిలబెట్టాలి**

**చదువు మాత్రమే జీవితంలో ఉన్నత స్థానంలో నిలుపుతుంది**

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మే 24 మేజర్ న్యూస్: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం హాల్లో ఈ సంవత్సరం మార్చి 2024లో జరిగిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 10/10 జిపిఏ సాధించిన ఊరుగొండ సాహిత్య, జడ్పిపి సెకండరీ పాఠశాల, పెద్దపూర్, కొత్తూరి అంజన, కెజిబివి, చిట్యాల, గంధం అక్షయ, ముత్యాల అభినయ, మహాత్మా జ్యోతి బా పూలే బిసి రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, గాంధీ నగర్ లకు టాబ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ముకాముఖీ నిర్వహించి భవిష్యత్ లో ఏమి కావాలనుకుంటున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాగా చదువుకుంటే అవకాశాలు అందివస్తాయని తెలిపారు.విద్య మాత్రమే మనిషిని ఉన్నతస్థితికి చేర్చగలదని చదివి మీ తల్లిదండ్రులకు, జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. మారుమూల గ్రామాల నుండి ఉన్నత చదువులకు పట్టణాలకు వెళుతున్నారని సౌకర్యాలు, ఎంకరేజ్మెంట్ చేయడం వల్ల మరింత అంకితభావంతో విద్యాభ్యాసం చేస్తారని ఆయన అన్నారు. ఇంటర్మీడియట్ లో సబ్జెక్టు పెరుగుతుందని కృషి, పట్టుదల, అంకితభావంతో సబ్జెక్టులో మెలకువలు సాధించాలని ఆయన సూచించారు. ఆసక్తి అంకితభావం, హార్డ్ వర్క్ మాత్రమే మనిషిని ఉన్నత శిఖరాలకు చేర్చగలవని ఆయన ఆకాంక్షించారు. ఎంచుకున్న చదువులో బాగ రాణించాలంటే అందుకు కృషి, పట్టుదలతో పాటు సబ్జెక్టుల్లో పట్టు సాధించాలని అన్నారు. ఐఐటీలలో సీటు సాధించాలని అక్కడ ఉచిత విద్య అందిస్తారని ఎలాంటి ఖర్చులు ఉండవని ఆయన పేర్కొన్నారు. మంచి కంపెనీలు, ప్రభుత్వ శాఖల్లో చక్కటి ఉద్యోగం లభిస్తుందని తద్వారా మంచి వేతనం వస్తుందని తెలిపారు. చదువుకుంటే అవకాశాలు వాటంతట అవే వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఉన్నత చదువులకు ఆటంకాలు ఏర్పడకుండా ఉండాలంటే విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. విద్యార్థులు చదువు అనే జర్నీ చేస్తున్నారని అందులో రాణించాలంటే ఒక తపన ఉండాలని అన్నారు. చాలా పోటీ ఉంటుందని అకుంఠిత దీక్షతో తట్టుకొని ఉన్నత స్థాయికి చేరాలని ఆయన పేర్కొన్నారు. ఒత్తిడి లేకుండా ఇష్టంగా చదవాలని, అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలరని అన్నారు. మీకు అందజేస్తున్న ఈ ట్యాబులు మీ ఉన్నత చదువులకు ఉపయోగపడతాయని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. భవిష్యత్తు జీవితంలో జాగ్రత్తగా ఉండాలని, లక్ష్యాన్ని సాధించటానికి నిర్విరామ కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఐఏఎస్, ఐపీఎస్, సాఫ్ట్ వేర్ ఇంజినీర్లు, శాస్త్ర వేత్తలుగా ప్రజలకు సేవలు అందించే స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఈఓ రామ్ కుమార్, కిషన్ రావు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





# కోపాకుల చెరువులో అర్ధరాత్రి అక్రమ తవ్వకాలు....!

**రాత్రి వేళలో కొనసాగుతున్న మట్టి, మొరం దందా**

**ట్రిప్పుకు రూ.800 నుండి రూ.1000 వరకు అమ్మకాలు**

**పట్టించుకోని నీటిపారుదల, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు**

చెన్నారావుపేట మే 24 (సూర్య మేజర్ న్యూస్): అర్ధరాత్రి వేళలో మట్టి, మొరం దందా యదేచ్ఛగా కొనసాగుతుంది. జెసిబిల సహాయంతో కొందరు అక్రమంగా తవ్వకాలను చేపడుతూ మట్టి, మొరాన్ని అక్రమంగా తరలించుకుపోతున్నారు. అంతేకాక ట్రాక్టర్ ట్రిప్పుకు రూ. 800 నుండి రూ.1000 వరకు అమ్మకాలను చేపడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ తతంగం గత కొద్ది రోజులుగా జరుగుతున్నా సంబంధిత నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు బాహాటంగా విమర్శిస్తున్నారు. వివరాల్లోకి వెళితే... చెన్నారావుపేట గ్రామ శివారులో అతిపెద్ద చెరువు అయిన కోపాకుల చెరువులో అర్ధరాత్రి వేళలో కొంతమంది జెసిబిలను పెట్టి అక్రమంగా తవ్వకాలను చేపడుతూ ట్రాక్టర్ల సహాయంతో మట్టి, మొరాన్ని ఇళ్లలోకి, ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న వారికి యదేచ్ఛగా తరలిస్తున్నారు. ఒక్క ట్రాక్టర్ ట్రిప్పుకు రూ.800 నుండి రూ.1000 వరకు అమ్మకాలను చేపడుతూ తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారని గ్రామస్తులు, ఆయకట్టు రైతులు, మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. సంబంధిత నీటిపారుదల శాఖ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులకు రాత్రి వేళలో మట్టి, మొరం అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం ఇచ్చినా తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జెసిబిల సహాయంతో గుంతలు తీయడం మూలంగా అనేక ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందని గ్రామస్తులు, ఆయకట్టు రైతులు, మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నీటిపారుదల శాఖ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు మట్టి, మొరం దందా పై దృష్టి సారించి కోపాకుల చెరువులో అక్రమ తవ్వకాలు చేపట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, ఆయకట్టు రైతులు, మత్స్యకారులు కోరుతున్నారు.





# నిరుద్యోగులను మోసం చేసిన కల్వకుంట్ల కుటుంబం

**దుబాయి పాస్పోర్ట్ బ్రోకర్ కేసీఆర్**

**దొంగ ఓట్ల పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**మోదీ ప్రకటించిన కోటి ఉద్యోగాలు ఏవి?**

**ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న**

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



స్టేషన్ ఘనపూర్, మే 24,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలోని సిరిపురం గార్డెన్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం శుక్రవారం జరిగింది.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థితీన్మార్ మల్లన్న మాట్లాడుతూ దొంగఓట్ల పల్లారాజేశ్వర్ రెడ్డి చేతగాక ఎమ్మెల్సీ పదవి వదిలిపెట్టి వెళ్లిపోయాడని విమర్శించారు. నిరుద్యోగుల అన్యాయం చేసిన కుటుంబం కల్వకుంట్ల చంద్రశేఖరరావుదని అన్నారు. కేసీఆర్ పై తాను ఒక్కడే యుద్ధం ప్రకటించడం జరిగిందన్నారు. కేసీఆర్ దుబాయి పాస్పోర్టు బ్రోకరని ఎద్దేవాచేశారు.బర్రెకు సున్నమేస్తున్న కేటీఆర్ అని అన్నారు.ప్రజలు వద్దన్నా వాళ్ళ బలుపు తగ్గలేదని



అన్నారు.ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలో చదివిన విద్యార్థులనుపల్లి బఠానీలని పోల్చే కేటీఆర్ కు పట్టభద్రులను ఓటు అడిగే హక్కు లేదని విమర్శించారు.అమెరికా నుంచి వచ్చిన రాకేష్ రెడ్డిని మేకను తిప్పినట్లు తిప్పుతున్నారని త్వరలో బలై పోతాడని తెలిపారు.బీజేపీ తరపున గుజ్జుల ప్రేమేంధర్ రెడ్డి 2 లక్షల ఉద్యోగలిస్తామని వస్తున్నాడని విమర్శించారు.తానుప్రజలకోసం పోరాడి జైలుకు పోయాను కేసీఆర్ నీబిడ్డ సారా దందా చేసి తీహార్ జైలుకు పోయిందని ఆరోపించారు.పల్లా రాజేశ్వర్ రెడ్డి దొంగ ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచడాని పల్లాను విడిచిపెట్టేది లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం,మహిళలు ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత కరెంటు బిల్లు ఇచ్చింది సోనియాగాంధీ అని పేర్కొన్నారు. కావున పట్టభద్రులు ఆలోచించి తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.కడియం శ్రీహరి మాట్లాడుతూకవిత లిక్కర్ కేసులో తీహార్ జైలులో ఉన్నాకూడా కేటీఆర్ సిగ్గు లేకుండా మాట్లాడం హాస్యాస్పదమన్నారు. త్వరలో కల్వకుంట్లబాగోతాలు బయటికి వస్తాయని తొందర పడవద్దని హితవు పలికారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరునెలలు కాలేదు అప్పుడే విమర్శించడం సరికాదన్నారు.రాష్ట్ర ప్రభుత్వంజూన్ 4 తరువాత 2 లక్షల ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.పట్టభద్రులను ఓటింగు కేంద్రం వరకు తీసుకువచ్చిఓటు వేయించే బాధ్యతనాయకులు తీసుకోవాలని కోరారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీష్ చందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, మండలాధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్ రెడ్డి,జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బెలిదె వెంకన్న,బూర్ల శంకర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక వసంత్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టబద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

**జిల్లాలో రెండవ రోజు మున్నూరు కాపుల చైతన్య యాత్ర**

**మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్**

ములుగు, సూర్యప్రతినిధి మే 24 (మేజర్ న్యూస్): పట్టబద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న ను భారీ మెజార్టీతో గెలిపించాలనీ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ పిలుపునిచ్చారు. జిల్లాలో రెండవ రోజు శుక్రవారం మున్నూరు కాపుల చైతన్య యాత్ర ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య పటేల్, జిల్లా అధ్యక్షులు పిట్టల మధుసూదన్ పటేల్ ఆధ్వర్యంలో ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట్, తాడ్వాయి మండలాల్లో మండల, గ్రామ కమిటీల సహకారంతో కొనసాగింది. జిల్లాలో సమ్మక్క సారలమ్మ అమ్మవారి లను దర్శించుకొని యాత్రను ప్రారంభించారు. భద్రాచలం తర్వాత ములుగు జిల్లాను చైతన్య యాత్ర రెండవ జిల్లా యాత్ర విజయవంతంగా పూర్తిచేసిన 9 మండలాల అధ్యక్షులు గ్రామ సంఘాల అధ్యక్షులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కుండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జిల్లా తెలంగాణలో ఉన్న ప్రజలు అమ్మవార్లను దర్శించుకొని సమ్మక్క సారలమ్మ దేవాలయం దగ్గర మున్నూరు కాపు నిత్యాన సత్రం నిర్మాణం చేయాలని చాలా రోజుల నుండి అనుకుంటున్నాము కానీ కమ్యూనిటీ ఐక్యత చేయుటకు, జిల్లాలు, మండలాలు, గ్రామాలు కాపులను స్థానిక ఎన్నికల్లో గెలిపించడం కోసం పని చేయడం జరుగుతుందన్నారు. ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు అశోక్ పటేల్ నిర్మాణం కొరకు భూమిని వారు కొని డొనేట్ చేయడానికి ముందుకు వచ్చినారనీ, త్వరలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య, జిల్లా అధ్యక్షులు పిట్టల మధుసూదన్ పటేల్ ఆధ్వర్యంలో వేములవాడ నిత్యాన్న సత్రం తరహాలోని మేడారంలో కూడా రూము దాతలు చాలామంది సత్రం నిర్మాణం చేయాలని అందరు కోరుచున్నారన్నారు. తప్పకుండా భూమి కొనుగోలు చేసిన తర్వాత ఒక కమిటీ ట్రస్ట్ ఏర్పాటు చేసి మంచి రోజు చూసుకొని భూమి పూజ చేయడం జరుగుతుందని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఏజెన్సీ ప్రాంతం ఉన్న జిల్లా కాబట్టి ఎక్కడ అవకాశం ఉన్న జడ్పిటిసి గాని, ఎంపిటిసి గాని, సర్పంచ్ గాని, వార్డ్ మెంబర్, మున్సిపల్ ఉన్నట్టయితే కౌన్సిలర్లు మన మున్నూరు కాపులను ఎక్కువ సంఖ్యలో గెలిపించుకోవాలని తెలిపారు. ములుగు జిల్లా అధ్యక్షుడికి పిట్టల మధుసూదన్ పటేల్ ఇప్పుడు ఉన్న గ్రామ సంఘాలు అనుబంధంగా మహిళా సంఘం, రైతు సంఘం, యూత్ సంఘం ఏర్పాటు చేయాలని




చెప్పడం జరిగినదన్నారు. చైతన్యయాత్రలో చాలామంది రైతు కూలీలుగా వ్యవసాయము చేసుకోవడం జరుగుతున్నదనీ వారి పిల్లలకు మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కానీ ఏదైనా వ్యాపారం చేసుకోవడం కొరకు కార్పొరేషన్ ఫండ్ స్ నుండి ఆర్థిక సహాయం చేయాలని రైతులకు ట్రాక్టర్స్, కానీ హార్వెస్టర్స్ కానీ పనిముట్లు గాని అందివ్వాలని చాలామంది రైతులు కోరారన్నారు.

తప్పకుండా తెలంగాణలో ఉన్న రైతులందరికీ విద్యాపరంగా చదువుకుంటున్న బాల బాలికలకు ప్రతి జిల్లా కేంద్రంలో హాస్టల్ భవనాలు కమ్యూనిటీ భవనాలు నిర్వాణము చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కి కార్పొరేషన్ విధివిధానాలు వినతి పత్రం ద్వారా అందజేయడం జరిగినదన్నారు.శనివారం నల్గొండ జిల్లా సూర్యపేట ప్రెస్ మీట్ పెట్టి మున్నూరు కాపు చైతన్య యాత్ర పోస్టర్లను ఆవిష్కరించడం జరుగుననీ, ఉమ్మడి ఖమ్మం జిల్లా, ఉమ్మడి వరంగల్ జిల్లా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న మున్నూరు కాపు పట్టభద్రులు, కుల బాంధవులు పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న కి 27 నాడు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తిన్మార్ మల్లనను గెలిపించాలని రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ, మండల కమిటీ, గ్రామ సంఘాలు అందరూ కోరడం జరుగుతుందన్నారు. జంగాలపల్లి సమీపంలో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పాల్గొని తీన్మార్ మల్లన్నకు మద్దతు ప్రకటించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడువాయి, గోవిందరావుపేట్ వెంకటాపూర్, ములుగు మండలాల అధ్యక్షులు కందుకూరి సమ్మయ్య పటేల్, అనిశెట్టి రామకృష్ణ పటేల్, మిల్కురి ఐలయ్య పటేల్, చింత నిప్పుల బిక్షపతి పటేల్, యాదగిరి పటేల్, జెట్టి సోమయ్య పటేల్, కోటి పటేల్, గందె శీను పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్తిస్థాయి వైద్య సేవలందించాలి

**ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి**

**రోగుల సహాయర్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలి**

**ఆస్పత్రిలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి**

**పారిశుధ్య కమిటీని ఏర్పాటు చేయాలి**

**కలెక్టర్ భవేష్ మిశ్రా**

**జిల్లా ప్రధాన ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మే 24 మేజర్ న్యూస్: జిల్లా ప్రధాన ఆస్పత్రిలో పూర్తిస్థాయి వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన ఆసుపత్రిని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వైద్య సేవలకు వచ్చిన రోగుల బంధువులతో వైద్య సేవలు, సౌకర్యా లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు హాస్పిటల్ లో ఏ వార్డ్ లు ఎక్కడ ఉన్నాయని సులువుగా గుర్తించడానికి వీలుగా సూచికల బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఆనారోగ్య సమస్యలతో వచ్చే వారికి సమయం చాలా విలువైనదని, వార్డులు కోసం కంగారు పడకుండా సకాలంలో అత్యవసర వైద్య సేవకలు పొందడానికి సులువుగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. అదేవిధంగా హాస్పిటల్ లో ఆయా సెక్షన్ల లో పనిచేసే సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించినా, ప్రజల పట్ల అమర్యాదగా ప్రవర్తించినా విధులు నుండి తొలగించాలని సూపరిం టెండెట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ ను ఆదేశించారు. తొలగించిన వారి స్థానంలో విధుల పట్ల ఆసక్తి, సేవ చేయాలన్న భావం ఉన్నవారిని నియమించాలని సూపరింటెండెంట్ కు కలెక్టర్ సూచించారు. అలాగే ఆసుపత్రిలో హెల్త్ డెస్క్ ను ఏర్పాటు చేసి వైద్య సేవలకు వచ్చే రోగులకు, రోగి బంధువులకు తగు సలహాలు, సూచనలు చేయాలన్నారు. హాస్పిటల్ లో పరిశుభ్రత కోసం హెల్త్ ఆఫీసర్ లతో ఒక కమిటీ ఏర్పాటు చేసి ప్రతి 15 రోజుల కొకసారి సమావేశమై పరిశుభ్రత, ఏదైనా మరమ్మతుల కోసం సమీక్షించుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. హాస్పిటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని మురుగు నీరు, చెత్త చెదారం వంటి వ్యర్థాలు లేకుండా ప్రతి రోజు శుభ్ర పరిచేలా చూడాలని మునిసిపల్ కమిషనర్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్, మునిసిపల్ కమిషనర్ రాజేశ్వర్ తదితరులున్నారు.






## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్న అధికారులు



భూపాలపల్లి రూరల్ మే 24 ,మేజర్ న్యూస్ సూర్య: ఖమ్మం, వరంగల్, నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల్లో భాగంగా జిల్లా ఎన్నికల విధులు కేటాయించబడిన 96 మంది అధికారులు శుక్రవారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారని జిల్లా కలెక్టర్ భావిష్ మిశ్రా తెలిపారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం పోస్టల్ బ్యాలెట్ అత్యంత భద్రత మధ్య ఈవీఎం ,వివి ప్యాడ్ భద్రపరచు గోదాములో భద్రపరిచినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి డిపిఓ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



## ట్రాక్టర్ కిందపడి చిన్నారి మృతి

చిట్యాల మే 24 మేజర్ న్యూస్; వేసవి సెలవులకు మేనత్త ఇం టికి వద్దకు వచ్చి ఆడుకుం టు న్న క్రమంలో వెనుక నుంచి ట్రాక్ట ర్ ఢీకొని ఓ చిన్నారి మృతిచెం దిన ఘటన శుక్రవారం మండ లంలోని అందుకు తండ లో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి గిద్దె ముత్తారం తండ గ్రామానికి చెందిన సీలోతు రా జు రాధిక దంపతులకు కూతు రు సీలోతు రియాన్వి(7) వేసవి సెలవులు రావడంతో తన మే నత్త భూక్య సుజాత ఇంటికి వచ్చింది. శుక్రవారం ఇంటి స మీపంలో ఆడుకుంటున్న స మయంలో భూక్య సుజాత బం ధువులకు చెందిన ట్రాక్టర్ డ్రైవ ర్ వెనుక నుంచి ట్రాక్టర్ ను తీ స్తున్న క్రమంలో వెనుక ఉన్న రియాన్విని తగలడంతో తలకు తీవ్ర గాయాలైనాయి. గాయ పడిన రియాన్విని చికిత్స నిమి త్తం భూపాల్ పల్లి ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా

మహబూబాబాద్ ప్రతినిధి, మే24,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లాప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటామని విద్యుత్ శాఖ ఎస్ఈ నరేష్ తెలిపారు. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి ఆసుపత్రిలోని విద్యుత్ సరఫరా, లోడ్, ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా పై పలుసూచనలు చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు విద్యుత్ వలన ఎలాంటి అసౌకర్యం కలవకుండా చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు ఈ..కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిఈ పి విజయ్, హాస్పిటల్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు , ఏఈ నవ్య, ఆస్పత్రి డాక్టర్ వైదేహి పాల్గొన్నారు.

